

తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | ఆదివారం 09 ఫిబ్రవరి 2025 | పేజీలు-23

# దేవునికి సేవచేయాలనే దృక్పదంతో ఉండాలి



# దశాబ్దాలుగా స్థానిక ప్రజల నిరీక్షణ!





- మందమర్రిలో ఈ సారైనా ఎన్నికలు జరిగేనా?
- మందమర్రి బల్దియాకు 31 ఏళ్లుగా పాలకవర్గం లేని వైనం
- నిధులు రాక అభివృద్ధికి ఆమడ దూరంలో
- పంచాయితీలుగా విభజించి ఎన్నికలు నిర్వహించాలని కోరుతున్న మందమర్రి వాసులు

**మందమర్రి**

మందమర్రి బల్దియాకు 31 ఏళ్లుగా పాలకవర్గం లేక నిర్వహణ అస్తవ్యస్తంగా మారిన పరిస్థితి ఏర్పడింది. పంచాయతీలుగా విభజించి ఎన్నికలను నిర్వహించాలని మందమర్రి వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. మందమర్రి పంచాయతీని 1993 అక్టోబరు 21న నోటిఫైడ్ ఏరియాగా ప్రకటించారు. 1995 మే 8న మందమర్రికి గ్రేడ్-3 పురపాలిక(బల్దియా) హోదాను కల్పించారు. ఛైర్మన్ పదవిని రిజర్వేషన్ ఎస్సీ (మహిళ)కు కేటాయిస్తూ ఎన్నికల నిర్వహణకు 1998 మే 21న ఉత్తర్వులను - మిగతా2లో

# ఎస్సీ వర్గీకరణ సమస్య ముగిసిందా?

- రాజ్యాధికారం వైపు బహుజనులతో, దళితులు కలిసి అడుగులు వేస్తారా!
- ఎస్సీ కులాల వర్గీకరణ ఇంతటితో ఆగిపోతుందా..
- వేల సంవత్సరాల నుండి గుడికి బడికి దూరం
- సమాజానికి దూరంగా ఉంచినటువంటి మన ధర్మ శాస్త్రం
- షమీ అక్తర్ చూపించిన విధంగా క్రిమిలేయర్ విధానాన్ని ప్రవేశపెట్టాలి
- మంచనపల్లి శ్రీనివాస్ అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి
- పిఆర్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు(జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత)

**పరిగి, ఫిబ్రవరి 08 (ప్రజాజ్యోతి):**

30 సంవత్సరాల ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి పరిష్కార మార్గం చూపినటువంటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి అలాగే మంత్రివర్గ ఉప సంఘానికి దళిత సంఘాల, మేధావుల పక్షాన జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత ఉపాధ్యాయులు, అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి, పిఆర్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు మంచనపల్లి శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు. భారతదేశంలో కుల/వర్ణ వ్యవస్థ ఎన్నో వేల సంవత్సరాల నుండి - మిగతా2లో



# రెసోనెన్స్ గురుకుల స్కూల్లో వార్షికోత్సవం



రెసోనెన్స్ గురుకుల స్కూల్ పటాన్ చెరువు క్యాంపస్‌లో 'రెసో దర్పణ్' పేరుతో వార్షిక వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా సంగారెడ్డి డీఈఓ ఎస్ వెంకటేశ్వర్లు, పటాన్ చెరువు ఎంఈఓ నాగేశ్వర్ నాయక్, ప్రత్యేక అతిథులుగా ప్రఖ్యాత రచయిత, దర్శకుడు, నటుడు తనికెళ్ల భరణి, సర్కిల్ ఇన్స్‌పెక్టర్ స్వామి గౌడ్ హాజరయ్యారు.

# ఎస్సీ వర్గీకరణ సమస్య ముగిసిందా?

-మొదటిపేజీ తరువాయి

గుడికి బడికి సమాజానికి దూరంగా ఉంచినటువంటి మన ధర్మ శాస్త్రం ఈ సమాజంలో నుండి దళిత బహుజనులను వారి యొక్క హక్కులను హరించింది అనడంలో అతిశయోక్తి లేదని, నేడు భారతదేశ ప్రథమ పౌరురాలు ద్రౌపతి ముర్ముకు గర్భగుడిలో ప్రవేశం లేదు అన్న అంశం మీ అందరికీ విదితమే అని మంచనపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ సమాజంలో అందరికీ సమానమైన సంపద ఉండాలని, అందరూ సమానమని పోరాటం చేసిన కమ్యూనిజం ఈ దేశంలో అట్టడుగు వర్గాల కోసం పని చేసిందని తెలియజేసుకుంటూ, ఈ దేశంలో అన్ని వర్గాలకు విద్యను అందించాలని సమాజంలో వారికి సమానమైనటువంటి హక్కులు కల్పించాలని అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బోధించు! సమీకరించు!! పోరాడు!!! అనే నినాదంతో దళిత వర్గాల్లో ఒక ఆశను దక్కించి అందుకోసం ఎన్నో నిద్రలేని రాత్రులు కలిపి రాజ్యాంగ రచనల్లో దళిత బహుజనులకు, మహిళలకు ప్రత్యేకమైనటువంటి హక్కులు కల్పించినటువంటి స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ . సమాజంలో అన్ని వర్గాలు అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం వారికి చేయూతనివ్వాలి రిజర్వేషన్లు కల్పించాలని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో చూపించిన విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నడుచుకుంటున్నాయి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో ఈ దేశంలో ఉన్నటువంటి ప్రతి సమస్యకు పరిష్కారం మార్గం చూపినటువంటి మహా మేధావి అని అన్నారు.

**వర్గీకరణ ఉద్యమం**

భారత రాజ్యాంగం ప్రకారం అట్టడుగు వర్గాలకు రిజర్వేషన్లు అందాలని గౌరవ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఈదుమూడి లో ఎస్సీ వర్గీకరణ ఉద్యమం పురుడు పోసుకుంది రాజ్యాంగం ప్రకారం రాజ్యం కల్పించిన అవకాశాలు అందరికీ అందాలని ఎస్సీ సామాజిక వర్గంలో వర్గీకరణ ఉద్యమం మాల సామాజిక వర్గానికి చెందిన వారు ఎక్కువగా లబ్ది పొందారని, మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారు తక్కువగా లబ్ధి పొందుతున్నారని , ఎందుకోసం గత 30 సంవత్సరాల నుండి వర్గీకరణ ఉద్యమాన్ని తన భుజస్కంధాలపై వేసుకొని వివిధ పార్టీల, వివిధ కులాల ప్రతి ఒక్కరి సపోర్టును కూడగట్టుకొని వర్గీకరణ ఉద్యమాన్ని నడిపినటువంటి ఘనత ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి ఉందని అన్నారు.

ఇందులో భాగంగానే 1996 సెప్టెంబర్ 10న ఉమ్మడి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జస్టిన్ పి రామచంద్ర రాజు నేతృత్వంలో ఏక సభ్య కమిషన్ వేయడం జరిగిందని, 2007 ఉషామేహర కమిషన్ వేయడం జరిగిందని మంచనపల్లి శ్రీనివాస్ అన్నారు. అదేవిధంగా 2024 ఆగస్టున సుప్రీంకోర్టు సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం షమీ అక్తర్ ఆధ్వర్యంలో ఏక సభ్య కమిషన్ వేయడం జరిగింది. సుప్రీంకోర్టు ఎస్సీ సామాజిక వర్గంలో ఉప కులాలు ఉన్నాయి అవి అన్ని హెూమోజీనియస్ కులాలు కావు (సజాతికావు) అందుకని ఎస్సీలలో వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వాలు చేసుకోవచ్చని సూచన చేయడం జరిగిందని తెలిపారు.

ఇందులో భాగంగా షమీ అక్తర్ 2011 జనాభా లెక్కల ప్రకారం, ఎస్సీ కులాలను మూడు విధాలుగా విభజించి వారికి రిజర్వేషన్లు కేటాయించడం జరిగింది ఎస్సీ ఏ గ్రూపుకు 1 శాతం , గ్రూపుకు 9 శాతం, సి గ్రూప్ కు 5 శాతం, రిజర్వేషన్లు ఇచ్చి వర్గీకరించడం జరిగిందని గుర్తు చేశారు. అందులో వాటి ఉపకులాలను చేర్చడం జరిగిందని అన్నారు.

**ఎస్సీ కులాల వర్గీకరణ ఇంతటితో ఆగిపోతుందా**

ఎస్సీ ఉప కులాలలో ఉన్నటువంటి కులాలు అన్ని హెూమోజీనియస్ కులాలు కావు, ఎవరి కల్చర్ వారిది. ఎస్సీ కులాల వర్గీకరణ గ్రూప్ కేటాయింపులు మాకు అన్యాయం జరిగిందని వారి నిరసన బహిర్గతంగా తెలియజేయడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా ఎస్సీ మాల ఉపకులమైన నేతకాని కులం మాకు మాల సామాజిక వర్గం కులాల కేటాయింపులో అన్యాయం జరిగిందని మేము మాలలతో కలిసి ఉండమని మాల ఉపకులమైన నేతకాని సామాజిక వర్గానికి చెందిన పార్లమెంటు మాజీ సభ్యులు నేతకాని వెంకటేష్ బహిర్గతంగా తన నిరసనను మందకృష్ణ ఆధ్వర్యంలో తెలియజేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రిగా ఉన్న బైండ్ల మాదిగ ఉపకులం చెందిన కడియం శ్రీహరిని మాదిగ మాతృ కులం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కడియం శ్రీహరి మా మాదిగ సామాజిక వర్గం కాదని మంత్రివర్గంలో మా మాదిగలకు స్థానం లేదని మాదిగకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని మాదిగ ఉపకులాన్ని మాదిగ మాతృ కులం ఉప కులాన్ని యాక్సెప్ట్ చేయలేదని తెలిపారు. ఈ రెండు సందర్భాలలో వర్గీకరణ ఉద్యమం ఇంతటితో ఆగిపోతుందని వీరు ఇరువురు కలిసి బహుజన రాజ్యాధికారం కోసం పనిచేస్తారనేటువంటి నమ్మకం ఎస్సీ సామాజిక వర్గంలో కనిపించడం లేదని ఇందుకోసం దళిత బహుజన మేధావులు ఆలోచించి బహుజన రాజ్యాధికారం కోసం ప్రయత్నం చేయాలని కోరుతూ షమీ అక్తర్ చూపించిన విధంగా క్రిమిలేయర్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరారు.

రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందాలనే ఉద్దేశంతోనే ఎస్సీ వర్గీకరణ ఉద్యమం మొదలైందని ఒకసారి అవకాశం తీసుకున్నవారు వారి సామాజిక వర్గ అభివృద్ధి కోసం వారు రిజర్వేషన్లను వదులుకోవాలని తద్వారా ఆ కులంలో ఉన్నటువంటి ఉపకులాలకు న్యాయం జరుగుతుందని చాలా సందర్భాలలో దళిత మేధావులు ఉద్యమకారులు మాట్లాడినటువంటి మాటలు విన్నాం అని,

ఇందుకోసం తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దళిత పక్షపాతి అదేవిధంగా మంత్రివర్గం అన్ని కులాలలో ఉన్నటువంటి మేధావులు, ప్రజా సంఘ నాయకులు ప్రతి ఒక్కరూ కలిసి రేవంత్ రెడ్డి ని ఒప్పించి వేరే రాష్ట్రాలలో వర్గీకరణ చేసిన సందర్భాన్ని గుర్తు చేస్తూ హర్యానా, పంజాబ్, తమిళనాడు రాష్ట్రాలు ఎస్సీల రిజర్వేషన్ శాతాన్ని 20 శాతానికి పెంచి వర్గీకరించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా తెలంగాణ లో ఉన్న మేధావులు ప్రజాస్వామ్యవాదులు ఇట్టి విషయం పై ప్రభుత్వాన్ని ఒప్పించి ఎస్సీ సామాజిక వర్గంలో ఉన్నటువంటి జనాభా దామాషా ప్రకారం వర్గీకరించాలని కోరుతూ

ఏది ఏమైనా ఎస్సీలలో మాల మాదిగ సామాజిక వర్గాలు వారి ఉపకులాల కన్నా ఎక్కువ ఫలాలు ఎక్కువ అభివృద్ధి చెందారన్న విషయం వాస్తవం అని తెలిపారు. ఎస్సీ ఉపకులాలను వారి యొక్క భావ భిప్రాయాన్ని బట్టి గ్రూపులుగా విభజించి ఎస్సీ మాదిగ ఉప కులాలను వర్గీకరించి ప్రభుత్వ పథకాలు అదేవిధంగా, అభివృద్ధి చెందని ఒక కులాలను ఒక గ్రూపుగా చేసి వారి జనాభా ప్రకారం కన్నా ఎక్కువ రిజర్వేషన్లు ఇస్తే ఆ ఉపకులాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. అదేవిధంగా మాల ఉపకులాలను విభజించి వారిని ఏ ఉపకులం ప్రభుత్వ పథకాలు సామాజికంగా ఆర్థికంగా వెనకబడి ఉన్నదో గ్రహించి వారికి ఒక గ్రూప్ చేసి వారి జనాభా కన్నా వారికి ఎక్కువ రిజర్వేషన్ కల్పించి ఉపకులాల అభివృద్ధి కోసం మాతృ కులాలు తమ రిజర్వేషన్లను తగ్గించుకోవాలని తదనంతరం ఎస్సీ సామాజిక వర్గం అభివృద్ధి చెందుతుందని ఈ విధంగా అభివృద్ధి చెందుతే ఎస్సీ ఉపకులాలలో వర్గీకరణ అంశం మళ్లీ పునరావృతం కాదని ఆశిస్తూ

ఉపకులాల అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలని,

మనందరికీ తెలుసినది ఏది ఏమైనా ఎస్సీ సామాజిక వర్గంలో మాల మాదిగ కులాలు ఎక్కువగా అభివృద్ధి చెందినది ఉపకులాలు వారి మాతృ కులాల కన్నా తక్కువ ఫలాలు తక్కువ అభివృద్ధి చెందిందన్న విషయం అందరికి తెలుసు కావున ప్రభుత్వాలు వారికి సరైనటువంటి సదుపాయాలు అవకాశాలు కల్పించి వారి అభివృద్ధి కోసం పాటుపడాలని కోరుకుంటూ మంచనపల్లి శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు.

# దశాబ్దాలుగా స్థానిక ప్రజల నిరీక్షణ!

-మొదటిపేజీ తరువాయి

జారీ చేసింది. మందమర్రిలో 1/70 చట్టం అమల్లో ఉన్నందున ఛైర్మన్ పదవిని ఎస్టీలకు కేటాయించాలంటూ మాజీ సర్పంచి మద్ది రాంచందర్ హైకోర్టును ఆశ్రయించడంతో 1998 జూన్ 18న ఎన్నికలను నిలిపివేస్తూ స్టే జారీ చేసింది. ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ చెన్నూరు మాజీ ఎమ్మెల్యే సొత్కు సంజీవరావు భార్య ఆశానిర్మల న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. చివరకు వాది, ప్రతి వాదుల తరఫున కోర్టులో ఎవరు హాజరుకాకపోవడంతో 2005 ఏప్రిల్ 5న ఈ కేసును డిస్మిస్ చేశారు. ఏజెన్సీ ఏరియా పరిధిలో ఉన్న పురపాలిక ఎన్నికలకు సంబంధించిన వివాదం తలెత్తినట్లయితే పార్లమెంట్ జోక్యం చేసుకుని షెడ్యూల్డ్ ఏరియాల విభాగం 9 (ఎ) చట్టం ప్రకారం బిల్లు ఆమోదించాల్సి ఉంది. పాలకవర్గం లేక నిధులు రాక : ఏజెన్సీ వివాదంతో పాలకవర్గం లేకుండా పోయింది. దీనికి తోడు గిరిజనేతరులు ఇక్కడ క్రయ, విక్రయాలు, నిర్మాణాలు చేపట్టేందుకు వీలు లేదు. దీంతో బల్దియాకు పెద్దగా ఆదాయం సమకూరే పరిస్థితి లేదు. పురపాలికకు నిధుల మంజూరు కూడా పెద్దగా లేకపోవడంతో అభివృద్ధి పనులకు ఇబ్బందిగా మారింది. దీనికితోడు పలు రకాల పన్నుల రూపంలో వచ్చే నిధులు ఒప్పంద కార్మికుల జీతభత్యాలకే సరిపోతున్నాయి. ఉద్ధృతంగా ఉద్యమాలు: గిరిజన చట్టాల ప్రకారం మందమర్రిని వివిధ పంచాయతీలుగా విభజించి ఎన్నికలు జరిపించాలని జేఏసీ కమిటీ అధ్యక్షుడు గుడికందుల రమేశ్? ఆధ్వర్యంలో 6 నెలల క్రితం ఉద్యమాన్ని చేపట్టి హైకోర్టును ఆశ్రయించారు. మందమర్రి పుర ఎన్నికలే లక్ష్యంగా నెలరోజుల క్రితం అన్ని కుల, రాజకీయ, ప్రజా సంఘాలను కలుపుకొని కన్వీనర్ అందుగుల శ్రీనివాస్ సారథ్యంలో ఎన్నికల సాధన కమిటీని ఏర్పాటు చేశారు.



## వైభవంగా బాలాంజనేయ స్వామి భవానీ శంకర్ దేవాలయ వార్షికోత్సవం.

-ఆలయం లో కుంభాభిషేక ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు..



సికింద్రాబాద్ /కంటోన్మెంట్ 8(ప్రజా జ్యోతి).

సికింద్రాబాద్ ఓల్డ్ బోయిన్ పల్లి లోని వెస్లీ టీచర్స్ కాలనీ గల స్వయంభు ప్రసన్న బాలాంజనేయ స్వామి ,భవానీ శంకర్ స్వాముల దేవాలయాలము 19 వ వార్షికోత్సవలు శనివారం ఆలయం కమిటీ సభ్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మొదటగా గణపతి పూజ. అష్ట దిక్పలక పూజ.గౌరీపూజా.పుణ్య వచనము.స్వామి వారికి సింధూర పూజ.మంగళ హారతి.ఆశీర్వచనం. జరిపించారు. అనంతరం పచ్చని మామిడి తోరణాలు, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలు, ప్రత్యేక పూజల నడుమ ఆలయ లో పలువురు దంపతుల తో వేదపండితుల హోమం చేస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వివిధ ప్రాంతాలకు చెందిన ఆంజనేయ భక్తులు ఈ వేడుకలో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పంటలు బాగా పండి రైతులు సభిక్షంగా ఉండాలని ఆంజనేయస్వామిని కోరుకున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో ఆలయ పురవీధులలో స్వామి వారి ఉత్సవ విగ్రహాలను భాజ భజంత్రీలతో భక్తుల నామస్మరణ మధ్య పల్లకి సేవ ఊరేగించారు అనంతరం పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదం అన్నదాన మహా ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు. కమిటీ సభ్యులు. చుట్టూ ప్రక్కప్రాంతల భక్తులు పెద్ద సంఖ్యలో పలుగున్నారు

## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 8(ప్రజా జ్యోతి )

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, కాలనీ సంఘం సభ్యులు, మహిళలు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని ప్రజలు విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ప్రజలందరికీ ప్రతిరోజు అందుబాటులో ఉంటానని తెలిపారు.మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు అదే విధంగా పలు శుభకార్యాల వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## నిరుపేదల ఆరోగ్యానికి భరోసా సీఎం రిలీఫ్ ఫండ్ - ఎమ్మెల్యే కె.పి.వివేకానంద

-రూ.1.75 లక్షల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే...

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 8(ప్రజా జ్యోతి )

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరి గుట్ట దేవమ్మ బస్తీకి చెందిన వై.రమేష్ మరియు సూరారం కాలని ఎన్టీఆర్ నగర్ కు చెందిన డి.సునంద ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. కాగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవడంతో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేపి వివేకానంద్ సదరుకుటుంబానికి భరోసానిచ్చారు. ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద దరఖాస్తు చేయించి రూ.1.75 లక్షలు మంజూరు చేయించారు. సంబంధిత చెక్కును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో 129 డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, 126 డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్, 130 డివిజన్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్, వార్డు సభ్యురాలు ఇంద్రా రెడ్డి, మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# కలిసికట్టుగా ముందుకు సాగాలి

-కుత్బుల్లాపూర్ మధ్య తరగతి, చిన్నతరగతి పత్రికల సమావేశంలో పాల్గొన్న జర్నలిస్టులు

-డా. ఎల్లంపల్లి సభాధ్యక్షతన పలు తీర్మానాల విజయవంతం

-జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా కొనసాగిన కార్యక్రమం

-సంపూర్ణ మద్దతు తెలిపిన విలేకరుల బృందం



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి )

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ చిన్న, మధ్య తరగతి పత్రికల విలేకరుల సమావేశం సూరారంలోని వీబీపీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేశారు. పలు సమస్యలపై చర్చించిన జర్నలిస్టులు చిన్న, మధ్యతరగతి పత్రికల విలేకరుల సంక్షేమ సంఘం ఏర్పాటు చేసిన నాలుగు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. అనంతరం జర్నలిస్టు మిత్రులు హడక్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ ప్రతినిధులుగా మాదగారి సుగ్రీవుడు, దప్పు రామస్వామి, గుడుగుల నర్సింగ్ రావు, డా. ఎల్లంపల్లి నర్సింలు, జుట్టు సాయి, కృష్ణ పంతులు, పి. గణేష్, గోపాల్ రెడ్డి, బాన్నాద వెంకటేష్, వాసాల బాలరాజ్, ఆకుల రమేష్, రాజమణి, మంజుల రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వారిని తోటి జర్నలిస్టులు శాలువాలతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ చిన్న, మధ్య తరగతి పత్రికల జర్నలిస్టుల సంక్షేమం కొరకు నిరంతరం కృషి చేస్తామని అన్నారు. వీరికి స్థానిక కేబుల్ టీవీ అసోసియేషన్ జర్నలిస్టులు మద్దతు తెలిపారు.



## డిగ్రీ కళాశాలలో సివిల్స్ ఆస్పిరెంట్స్ క్లబ్ ప్రారంభోత్సవం

హైదరాబాద్‌లోని మెహిదీపట్నం జి. పుల్లారెడ్డి డిగ్రీ కళాశాలలో సివిల్స్ ఆస్పిరెంట్స్ క్లబ్ ప్రారంభోత్సవం సివిల్ సర్వీసెస్ ఆస్పిరెంట్స్ కొరకు హైదరాబాద్ లోని 21st సెంచరీ IAS అకాడమీ వారు Vings Media మరియు G5 మీడియా వారి సహకారంతో, మెహిదీపట్నంలోని G. పుల్లా రెడ్డి డిగ్రీ కళాశాలలో సివిల్స్ ఆస్పిరెంట్స్ క్లబ్‌ను శనివారం ప్రారంభించారు. సివిల్స్ ఆస్పిరంట్స్ క్లబ్‌ను జి పుల్లారెడ్డి డిగ్రీ మరియు పిజి కళాశాల కార్యదర్శి పి.సుబ్బారెడ్డి అధికారికంగా ప్రారంభించి, 2%st సెంచరీ ఐఎఎస్ అకాడమీ అందించిన అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 21st సెంచరీ IAS అకాడమీ చైర్మన్ శ్రీ పి. కృష్ణ ప్రదీప్ మాట్లాడుతూ సమాజానికి సేవ చేయాలనే దృఢమైన కోరిక విద్యార్థులకు కలిగి ఉంటే సివిల్స్ లో విజయం సాధించడం కష్టం ఏమీ కాదని అన్నారు . 21st సెంచరీ IAS అకాడమీ డైరెక్టర్ & చీఫ్ మెంటర్ డాక్టర్. భవానీ శంకర్ మాట్లాడుతూ, క్లబ్ భాగంగా, 21st సెంచరీ IAS అకాడమీ తన కార్పొరేట్ సామాజిక బాధ్యత (CSR) కింద ఉచిత మాస్టర్ తరగతులను అందజేస్తుందని తెలిపారు. వీటిలో 24-గంటల ఇంటెన్సివ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లు, UPSC ప్రిపరేషన్ కోసం కీలకమైన సబ్జెక్టులను నిపుణులైన ఫ్యాకల్టీ సభ్యులచే నిర్వహించబడతాయి అని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె మురళీకృష్ణ మాట్లాడుతూ 250 మంది విద్యార్థులు సివిల్స్ ఆస్పిరంట్స్ క్లబ్ లో నమోదు చేసుకున్నారని, వారిలో 103 మందిని వారికి ఉన్న ఆసక్తి ఆధారంగా ఎంపిక చేసినట్లు తెలిపారు. అధ్యాపకులు, విద్యార్థులు మరియు వింగ్స్ మీడియా మరియు G5 మీడియా ప్రతినిధులు-శ్రీ. గిరి ప్రకాష్, శ్రీ. గణేష్, శ్రీ. మహేష్, మరియు శ్రీ. ప్రసాద్ పాల్గొన్నారు.



# చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ





-భీష్మ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు భజనలు

-విష్ణు సహస్రనామ పారాయణ మండలి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం

-భక్తులకు అన్నదానం చేసిన ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు

**నందిగామ, ఫిబ్రవరి 08(ప్రజాజ్యోతి):**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో భీష్మ ఏకాదశి సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు ఆధ్వర్యంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ మండలి షాద్నగర్ ఆధ్వర్యంలో దేవాలయ ఆవరణలో 41సార్లు శ్రీ హనుమాన్ చాలీసా పారాయణ చేశారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీరామ నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతుల ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ప్రధాన అర్చకులు రఘుపతిరావు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం చేసిన ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావును దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విష్ణు సహస్రనామ పారాయణ మండలి సభ్యులు నక్క నరసింహులు యాదవ్, ఆదిరాల కలమ్మ, శంకరయ్య, భూపాల్ రెడ్డి, పరశురాం, శ్రవణ్ కుమార్, భజన భక్త బృందం సభ్యులు వసంత రావు, అన్నారం రఘు గౌడ్, రాఘవేందర్ గౌడ్, గడ్డమీది రమేష్ ముదిరాజ్, శంకర్ గౌడ్, రఘునందన్ రెడ్డి, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మికాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థిని కి ఆర్థిక సహాయం చేసిన హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 08 (ప్రజాజ్యోతి):**

వచదువులో రాణిస్తున్న ఇంటర్ విద్యార్థినికి హోప్ ఫౌండేషన్ రూ 25 వేల రూపాయల ప్రోత్సాహక ని హోప్ ఫౌండేషన్ అధినేత కొండ విజయ్ అందచేసారు. శనివారం హోప్ ఫౌండేషన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో చందానగర్ శాంతినగర్ కు చెందిన భార్గవి ఇంటర్ మొదటి సంవత్సరం విద్యను అభ్యసిస్తుంది. విద్యలో రాణిస్తున్న భార్గవికి హోప్ ఫౌండేషన్ ద్వారా రూ 25 వేల నగదును అందచేయడం పట్ల విద్యార్థిని, మరియు తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చంద్ర శేఖర్, సదాశివుని విజయ్ కుమార్,మధుసూదన్ రెడ్డి, మల్లేష్ యాదవ్,మిద్దెల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శ్రీ గిరిజామృతా లింగేశ్వరస్వామి కల్యాణోత్సవం..



**నందిగామ, ఫిబ్రవరి 08(ప్రజాజ్యోతి):**

భీష్మ ఏకాదశిని పురస్కరించుకుని షాద్ నగర్ పట్టణంలోని శ్రీ శివమారుతి గీతా అయ్యప్ప మందిరలో శ్రీ గిరిజామృతా లింగేశ్వర స్వామి(శివపార్వతుల) కల్యాణోత్సవాన్ని దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ లష్కర్ ఆంజనేయులు, కార్యదర్శి రెటికల్ నందీశ్వర్, కోశాధికారి దాస కృష్ణయ్య ఆధ్వర్యంలో అర్చకులు వేదమంత్రోచ్చారణలతో నిర్వహించారు. ప్రతి సంవత్సరం భీష్మ ఏకాదశి రోజున స్వామివారి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కళ్యాణోత్సవంలో గురుస్వామి గిరీషన్ నాయర్, లక్ష్మయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం సభ్యులు మహిళా సభ్యులు, శివ మారుతి గీతా అయ్యప్ప మందిర వినాయక యూత్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# రెసోనెన్స్ గురుకుల స్కూల్లో వార్షికోత్సవం






-ఘనంగా 'రెసో దర్పణ్' వేడుకలు

**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 08 (ప్రజాజ్యోతి):**

రెసోనెన్స్ గురుకుల స్కూల్ పటాన్ చెరువు క్యాంపస్‌లో 'రెసో దర్పణ్' పేరుతో వార్షిక వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా సంగారెడ్డి డీఈఓ ఎస్ వెంకటేశ్వర్లు, పటాన్ చెరువు ఎంఈఓ నాగేశ్వర్ నాయక్, ప్రత్యేక అతిథులుగా ప్రఖ్యాత రచయిత, దర్శకుడు, నటుడు తనికెళ్ల భరణి, సర్కిల్ ఇన్స్‌పెక్టర్ స్వామి గౌడ్ హాజరయ్యారు. హైదరాబాద్‌లోని పటాన్ చెరువు దగ్గర ఉన్న రెసోనెన్స్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఐఐటీ జేఈఈ, నీట్, జేఈఈ (మెయిన్స్ ం అడ్వాన్స్‌డ్), ఇతర ఇంజనీరింగ్, మెడికల్, కామర్స్, లా ప్రవేశ పరీక్షలలో శిక్షణ ఇచ్చే ఇనిస్టిట్యూట్.ఈ సందర్భంగా రెసోనెన్స్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్, తెలంగాణ & ఏపీ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ ఈ వేడుక విజయాలను గుర్తించడమే కాకుండా ఉత్సాహంతో జరుపుకునే ఒక ప్రయాణం అన్నారు. అంకితభావం కలిగిన ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. విద్యార్థులకు మార్గనిర్దేశం చేయడంలో, స్ఫూర్తిని నింపడంలో ముందుంటున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ పూర్తి సామర్థ్యాన్ని చేరుకునేలా చేస్తున్నారన్నారు. వాళ్ల అచంచలమైన నిబద్ధత మా విజయానికి మూలస్తంభం అన్నారు. రెసోనెన్స్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ప్రేరణ, సంరక్షణ అనేవి కేవలం సంచలన పదాలు మాత్రమే కాదని, అవి మా విధానంలో అంతర్భాగాలని తెలిపారు. విద్యార్థులను విద్యాపరంగానే కాకుండా వ్యక్తిగతంగా కూడా ఎదగడానికి ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. 'మీలో ప్రతి ఒక్కరూ మన గొప్ప కథలో ఓ అంతర్భాగం, ఈ ఆనందోత్సవాన్ని ముందుకు తీసుకెళ్దాం, ఉజ్వల భవిష్యత్తును సృష్టిద్దాం. ఈ అద్భుత ప్రయాణంలో మీరు ఓ ముఖ్యమైన భాగమైందందుకు హృదయపూర్వక ధన్యవాదాలు' అని తెలిపారు. హైదరాబాద్‌లో మధాపూర్, తార్నాక్, వెస్ట్-మారేడ్‌పల్లి, దుండిగల్, మేడ్చల్, కుకట్‌పల్లి తదితర ఆరు ప్రాంతాల్లో తొమ్మిది క్యాంపస్‌లు ఉన్నాయి. డే స్కాలర్, హాస్టల్ సౌకర్యాలు కలవు. ఇవి బాలురు, బాలికల కోసం అందుబాటులో ఉన్నాయి.గత ఇరవై ఏళ్లలో 46,000 పైగా రెసోనెన్స్ విద్యార్థులు ఐఐటీలకు ఎంపికయ్యారు. 2,50,000 పైగా విద్యార్థులు నిట్స్ లో లో ప్రవేశం పొందారు. గత 10 ఏళ్లలో 17,000 పైగా విద్యార్థులు వైద్య విద్యా సీట్లను సాధించారు. గత మూడు సంవత్సరాలుగా కోవిడ్ కష్టకాలంలో కూడా జేఈఈ మెయిన్స్ లో రెసోనెన్స్ హైదరాబాద్ 75 శాతం విజయశాతం సాధించింది.

# రావులపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

- ఎమ్మెల్యే నిధులతో సిసి రోడ్డు నిర్మాణం
- రావులపల్లి మాజీ సర్పంచ్ కేసారం శ్రీనివాస్





**చేవెళ్ల ఫిబ్రవరి 08(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండలం రావులపల్లి గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామస్తులతో కలిసి మాజీ సర్పంచ్ కేసారం శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సిసి రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించిన ఎమ్మెల్యేకు గ్రామస్తుల తరపున ధన్యవాదాలు తెలిపారు. గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోటూరి సుదర్శన్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మొకిల కిష్టయ్య, రావులపల్లి గ్రామం మాజీ సర్పంచులు గోటూరి బాలయ్య కావలి బుచ్చయ్య, పట్లోళ్ల హనుమంత్ రెడ్డి, బాలరాజు, గ్రామ వార్డు సభ్యులు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఈలో లిస్టింగ్ అయిన మాగెల్లానిక్ క్లౌడ్ లిమిటెడ్

**ముషీరాబాద్, ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి) :**




మాగెల్లానిక్ క్లౌడ్ లిమిటెడ్ నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ లో తాము లిస్టింగ్ చేసినట్లు మాగెల్లానిక్ క్లౌడ్ లిమిటెడ్ యొక్క గ్లోబల్ ఎండీ, సీఈఓ మేనేజింగ్ డైరెక్టర్ జోసెఫ్ సుధీర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇది సాంకేతిక రంగంలో అసాధారణమైన వృద్ధి, ఆధిపత్యాన్ని నొక్కి చెబుతూ కంపెనీ యొక్క అవిశ్రాంత ప్రయత్నాలను వెల్లడించే ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందన్నారు. మాగెల్లానిక్ క్లౌడ్ లిమిటెడ్ యొక్క వృద్ధి పథంలో ఇది కొత్త అధ్యాయంగా నిలవటంతో పాటుగా సాంకేతిక రంగంలో దాని స్థానాన్ని బలోపేతం చేసే ఒక చోదక శక్తిగా ఉంటుందన్నారు. ఎన్ఎస్ఈలో జాబితా చేయడం మాగెల్లానిక్ క్లౌడ్ లిమిటెడ్ కి ఒక చిరస్మరణీయ సందర్భం అన్నారు. ఆవిష్కరణ, శ్రేష్ఠత పట్ల తమ బృందం యొక్క అచంచలమైన నిబద్ధతకు ధృవీకరణ అని పేర్కొన్నారు. సాంకేతిక ఆవిష్కరణలలో మాగెల్లానిక్ క్లౌడ్ లిమిటెడ్ ముందంజలో ఉందనీ, ఇ-సర్వైలెన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఐటీ-ఆధారిత సేవలు, డ్రోన్ తయారీలో ప్రత్యేకత కలిగి ఉందని వెల్లడించారు.

# వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థుల్లో కొత్త ఆలోచనలు కలిగిస్తాయి

-మమతా హై స్కూల్ లో వైజ్ఞానిక ప్రదర్శన లో నమూనాలను పరీక్షిస్తున్న అతిథులు ..

**సికింద్రాబాద్ /కంటోంమెన్మెట్ .8(ప్రజా జ్యోతి )**



పాఠశాలల్లో వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో కొత్త ఆలోచనలను కలిగిస్తూ వారిలో వున్నా ప్రతిభ ను వేలికి తీయడానికి ఉపయోగపడుతాయని ఈ ప్రదర్శనలలో విద్యార్థులు తమ సృజనాత్మకతను, పరిశోధనాసక్తిని దోహద పడుతాయని కంటోంమెన్మెట్ విశ్రాంతి హెల్త్ సూపరిండెంట్ అబ్దుల్ మొహినొద్దీన్ అన్నారు , సికింద్రాబాద్ కంటోంమెన్మెట్ మూడవ వార్డ్ లో గల విమాన్ నగర్ లోని మమత హై స్కూల్ లో వైజ్ఞానిక ప్రదర్శన పోటీలు నిర్వహించారు , ఈ కార్యక్రమానికి ముఖ్య తిధిగా కంటోంమెన్మెట్ విశ్రాంతి హెల్త్ సూపరిండెంట్ అబ్దుల్ మొహినొద్దీన్ ఫల్గుణి పాటశాల ప్రిన్సిపాల్ ఇంద్ర రెడ్డి తో కలిసి ప్రారంభించారు . ఈ క్రమం లో విద్యార్థులు ప్రదర్శించిన పలురకాల నమూనాలను పరీక్షించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు అనంతరం అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విదేర్థులను అభినందించి బహుమతులను అందజేసారు కార్యక్రమం లో రాజేశం , శ్రీనివాస్ , లతోపాటు ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు పాల్గున్నారు

# ఢిల్లీలో బిజెపి గెలుపు సంబరాలు చేసుకున్న నాయకులు





**చేవెళ్ల ఫిబ్రవరి 08(ప్రజా జ్యోతి):**

హోరాహోరీగా సాగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ ఘనవిజయం సాధించడం పట్ల చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం హర్షం వ్యక్తం చేశారు.70 అసెంబ్లీ స్థానాల్లో 48 స్థానాలను గెలుచుకుందన్నారు. ఢిల్లీలో బిజెపి గెలవడంతో చేవెళ్ల మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్న ఆధ్వర్యంలో బిజెపి నాయకులు సంబరాలు ఘనంగా చేసుకున్నారు. బాణాసంచా పేలుస్తూ స్వీట్లు తినిపించుకున్నారు. ఆ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కే.ఎస్.రత్నం మాట్లాడుతూ... ఢిల్లీ ప్రజలు అవినీతి ఆమ్ ఆద్మీ పార్టీని వాళ్ల చీపురుతోనే వాళ్లను తుడ్చి బిజెపి పార్టీకి పట్టం కట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక్క స్థానం కూడా గెలవకుండా జీరోతో చతికిల పడిందన్నారు. ప్రజలంతా మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు బిజెపి ఖాతాలో పడతాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, కుంచం శ్రీనివాస్, రాష్ట్ర ధార్మిక శాఖ సభ్యులు కేశపల్లి వేంకట్ రామ్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు కృష్ణ గౌడ్, బిఎస్ఎన్ఎల్ అడ్వైజర్ కమిటీ సభ్యుడు సామ మాణిక్య రెడ్డి, ఆంజనేయులు గౌడ్, శ్రీనివాస్, శర్వలింగం, మిట్ట వెంకట రంగారెడ్డి, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి, మండల బీజేవైఎం అధ్యక్షుడు పత్తి సత్యనారాయణ, జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు అశోక్, బీజేవైఎం టౌన్ ప్రెసిడెంట్ బండారి చంద్రశేఖర్, ప్రకాష్, కృష్ణారెడ్డి, బర్ల కృష్ణ, గాజులగూడెం శ్రీనివాస్ రెడ్డి, కరుణాకర్, చేగురి ప్రవీణ్ రెడ్డి, మధుకర్ రెడ్డి, బిజెపి బిజెవైఎం నాయకులు పాల్గొన్నారు.

# బీసీలను అణిచివేసేలా రేవంత్ సర్కార్ కుట్ర

-రిజర్వేషన్లు అందకుండా జనాభాను తగ్గించారు
-రేవంత్ సర్కార్ కు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమి తప్పదు
-కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటానికి బీసీలు సిద్ధం కావాలి
-భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ధ్వజం

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 08 (ప్రజాజ్యోతి):**

బీసీలను అణిచేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ కుట్రలు పన్నిందని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు.బీసీలను తగ్గించి చూపిస్తూ రిజర్వేషన్లు అందకుండా చేసేలా రేవంత్ ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ సీట్లు ఇవ్వాల్సి వస్తుందని కుట్ర పూరితంగా బీసీలను తగ్గించి ఓసీలను పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకొని జనం మధ్య చిచ్చు పెట్టేలా వ్యవహరిస్తున్నారని తెలిపారు. కుల గణన అంతా తప్పుల తడకే అని కొట్టిపారేశారు. సగం మంది ఇండ్లకు అసలు కుల గణన చేయలేదన్నారు. కాంగ్రెస్ సర్కార్ చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు ప్రతిపక్షాలపై విమర్శలు చేయడం మానుకోవాలని సూచించారు. అసెంబ్లీ సమావేశం పెట్టి చట్టం చేయకుండా నాన్చారన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయకుండా కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా బీసీలకు రిజర్వేషన్లు అందకుండా, తగ్గించేలా రేవంత్ సర్కార్ వ్యవహరిస్తుండటం అత్యంత దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. రేవంత్ సర్కార్ పై బీసీలంతా పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు సమన్యాయం చేసి చూపించారని, రేవంత్ సర్కార్ మాత్రం అన్ని వర్గాలకు మొండి చూయి చూపిస్తున్నారని ధ్వజమెత్తారు. రానున్న ఎన్నికల్లో భారాస భారీ మెజార్టీతో అన్ని స్థానాల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.



# దేవునికి సేవచేయాలనే దృక్పదంతో ఉండాలి





**-మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్**

**-శ్రీ శివరాజ హరిహర దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం**

**శామీర్ పేట్, ఫిబ్రవరి 08,(ప్రజాజ్యోతి)**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడుచింతలపల్లి లో శ్రీ శివరాజ హరిహర దేవాలయం నూతన పాలక మండలి శనివారం ప్రమాణ స్వీకారం చేసింది. పాలకమండలి చైర్మన్‌గా వంగ శ్రీనివాస్ రెడ్డితో పాటు సభ్యులుగా జెర్రిపోతుల నర్సింలు, రాంపల్లి మహేశ్వరీ, మేడిపల్లి బాలరాజు,అర్చకులు త్రిగుళ్ల సంతోష్ శర్మ లతో దేవాదాయ శాఖ ఇన్స్‌స్పెక్టర్ ప్రణీత్ కుమార్ శనివారం ప్రమాణం చేయించారు. ఈ ప్రమాణ స్వీకారాణికి ముఖ్య అథిధిగా హజరైన మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జి తోటకూర వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎంతో పేరుగాంచిన దేవాలయంగా శ్రీ శివరాజ హరిహర దేవాలయం ఉందని భక్తులు స్వామివారి దర్శనానికి అధిక సంఖ్యలో వస్తుంటారు కనుక భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రూపకల్పన చేయాలని పాలకమండలి సభ్యులకు సూచించారు. గతంలో లాగా కాకుండా దేవాలయ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. పదవి ఆకాంక్షతో కాకుండా దేవునికి సేవచేయాలనే దృక్పదంతో ఉండాలని ఆయన కోరారు. ప్రతి ఏడాదిలో జరిగే ఉత్సవాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా నిర్వహించాలన్నారు. చైర్మన్ వంగ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అందరిని కలుపుకొని దేవాలయం అభివృద్ధికి పాటుపడుతూ, దేవాలయంలో జరిగే ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. దేవాలయం చైర్మన్ గా అవకాశం కల్పించినందుకు అందరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుదీర్ రెడ్డి, సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్, మండల తహసీల్దార్ వెంకట్ నర్సింహా రెడ్డి, నాయబ్ తహసీల్దార్ నాగజ్యోతి, ఎంపీవో మంగతయారు, మాజీ సర్పంచ్ లు దోసకాయల వెంకటేష్, జాం రవి, పట్ట బాల్ నర్సింహా, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మారెడ్డి, నేమూరి విష్ణు గౌడ్,భిమిడి జైపాల్ రెడ్డి,వేణుగోపాల్ రావు, రాజేంద్రప్రసాద్ గౌడ్,వెంకటగిరి ప్రసాద్,నల్ల ప్రభాకర్ రెడ్డి,టేకుల హనుమంత్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ లు అఖిలేష్ రెడ్డి,నాగరాజు, మాజీ ఉప సర్పంచ్ వెంకటరమణ రెడ్డి,ర్యాకల శ్రీకాంత్ గౌడ్,భూపాల్ రెడ్డి, తుంకి వెంకటేష్,ఉద్దెమర్రి శ్రీ విష్ణు శివాలయం ధర్మకర్తలు బూడిద రవీందర్ గౌడ్, సామల రాజిరెడ్డి, గ్రామస్తులు చెక్కల నర్సింలు, శ్రీశైలం, సందీప్ రెడ్డి, టేకుల ప్రవీణ్ రెడ్డి, మేడిపల్లి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సమర్ధ పాలన కోసం బీజేపీ ని గెలిపించారు.

**-రాబోవు రోజుల్లో తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ ని సాగనంపడం ఖాయం**

**-బీజేపీ అధ్యక్షుడు కొరివి కృష్ణ ముదిరాజ్**

**శామీర్ పేట్, ఫిబ్రవరి 08,(ప్రజాజ్యోతి)**




ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపొందడంతో శామీర్ పేట్ మండలం బీజేపీ శ్రేణులు సంబురాలు చేసుకున్నారు. శనివారం శామీర్ పేట్ మండలం అలియాబాద్ చౌరస్తా లో బీజేపీ పార్టీ అధ్యక్షుడు కొరివి కృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఢిల్లీ బీజేపీ గెలుపు సంబరాలు నిర్వహించారు. స్థానిక బీజేపీ నేతలు, పార్టీ కార్యకర్తలు స్థానికులకు స్వీట్లు పంపిణీ చేసి, టపాసులు కాల్చారు. ఈ సందర్భంగా కృష్ణ ముదిరాజ్ మాట్లాడుతూ ఢిల్లీలో ప్రజలు అవినీతి ప్రభుత్వాన్ని సాగనంపి, సమర్ధ పాలన కోసం బీజేపీ ని గెలిపించారన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలోను అవినీతి, అసమర్ధ పాలనతో ప్రజలను వేదిస్తున్న కాంగ్రెస్ పార్టీ ని ప్రజలు సాగనంపడం ఖాయమన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం బీజేపీ పార్టీ ఎల్లవేళలా పనిచేస్తుందన్నారు. 2028లో భారతీయ జనతా పార్టీ తెలంగాణలో కమలం వికసిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలం మాజీ అధ్యక్షుడు కైరా యాదగిరి,షామీర్పేట్ మండలం మాజీ బీజేవైఎం అధ్యక్షుడు శరత్ కుమార్, మంచినీళ్ల లక్ష్మణ్,రమేష్, నీరుడి అశోక్,జగన్ మోహన్ రెడ్డి,మల్లేష్,నరేష్, అల్లం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## 'పాఠశాల పరిసరాలు పరి శుభ్రంగా ఉంచుకోవాలి' . ఏం ఈ ఓ. శ్రీనివాస్

**కల్హే ర్. 8. ఫిబ్రవరి టప్రజా జ్యోతి**



సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండలం పొమ్యానాయక్ తాండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఎంఈవో శ్రీనివాస్ సందర్శించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు, పాఠశాల రికార్డులు, విద్యార్థులు చదువుతున్న తీరును పరిశీలించారు. ఎంఈవో మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని, చదువులో వెనుకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.

## పండరిపూర్ మహాదీక్షేత్రంలోని గజేంద్ర ఆశ్రమాన్ని సందర్శించిన.డాక్టర్. పి సంజీవరెడ్డి



**కల్హే ర్. 8. ఫిబ్రవరి ప్రజా జ్యోతి..**

మహారాష్ట్రలోని దివ్య క్షేత్రమైన పండరీపూర్ విఠలేశ్వర దివ్యదర్శనం అనంతరం. మహా క్షేత్రంలోని గజేంద్ర ఆశ్రమాన్ని నారాయణఖేడ్ శాసనసభ్యులు పి సంజీవరెడ్డి సందర్శించారు. ఆశ్రమ పీఠాధిపతి కరణ్ మహారాజ్ ఎమ్మెల్యే గారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక ఆశ్రమంలో విఠలేశ్వరుని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు కరణ్ మహారాజ్ ఘనంగా సన్మానం చేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యేసురెడ్డి భక్తులు ప్రజలు తదితరులు ఉన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని విజయవంతం చేద్దాం




**చేవెళ్ల ఫిబ్రవరి 08(ప్రజా జ్యోతి):**

50 సంవత్సరాల తర్వాత జరుగుతున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థులు పిలుపునిచ్చారు. శనివారం చేవెళ్ల పట్టణంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులను ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆహ్వానించారు. చేవెళ్ల గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో చదివిన ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి ఆహ్వానించారు. ఫిబ్రవరి 16 న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమ్మేళన కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాలలో చదివిన విద్యార్థులంతా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ షఫీద్దీన్, దేవర వెంకట్ రెడ్డి, ఆగిరెడ్డి, బురాన్ ప్రభాకర్, కాజా పాషా, శ్రీనివాస్, బండారి వెంకటరెడ్డి, కుంచం సంతోష్, బల్వంత్ రెడ్డి, నరోత్తం రెడ్డి, కమల్ రెడ్డి, బండారి శ్రీనివాస్ రెడ్డి, మాణిక్య రెడ్డి, వెంకటరెడ్డి, మల్ రెడ్డి, వడ్డే జంగయ్య, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన సంబరాలు

-చారిత్రాత్మక విజయం

-బిజెపి మీర్పేట్ అధ్యక్షులు ముఖేష్



ప్రజా జ్యోతి ఎల్బీనగర్ ప్రతినిధి

ఢిల్లీలో జరిగినటువంటి ఎన్నికలలో బిజెపి ఘనవిజయం సాధించిందని మీర్పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు ముఖేష్ ఈ సందర్భంగా అన్నారు బిజెపి విజయం చారిత్రాత్మకం.. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారత దేశం అని చెప్పుకోవడం గర్వంగా ఉంది. ఢిల్లీలో వాయు కాలుష్యం.. రాజకీయ కాలుష్యం ఎక్కువగా ఉంది.. ఒక్కోసారి పరిస్థితి తారుమారు అవుతుంది.. ఇందుకు ఉదాహరణ ఢిల్లీ ప్రధాని మోడీపై నమ్మకంతోనే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో ఘన విజయం సాధించింది అన్నారు మన దేశ ప్రధాని మోదీ నాయకత్వాన్ని ప్రజలు బలపరిచారు అని ఈ సందర్భంగా అన్నారు

ఢిల్లీని వాయుకాలుష్యం, పారిశుధ్య సమస్యలు పట్టి పీడిస్తున్నాయి.ఆప్ ప్రభుత్వంలో స్కీములు స్కీములు లిక్కర్ మరియు వివిధ రంగాలలో అవినీతి పేరుకుపోయిందని ఢిల్లీ ప్రజలు ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పారని అలాగే కాంగ్రెస్ జీరో హ్యాట్రిక్ సాధించిందని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో సోమేశ్వర్ గాజుల మధు గౌరీ శంకర్ జగన్ తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# చారిత్రాత్మక విజయం

-ఢిల్లీ గడ్డ కాషాయపు అడ్డ

-పారంద సాయి



ప్రజా జ్యోతి ఎల్బీనగర్ ప్రతినిధి

మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ బొమ్మల గుడి చౌరస్తా నుండి జాతీయ రహదారి మీదుగా ఎస్సీ మోర్చా డివిజన్ అధ్యక్షులు పారంద సాయి ఆధ్వర్యంలో కుంట్లూరు రోడ్డు నుండి ప్రగతి నగర్ కాలనీ,ప్రియదర్శిని కాలనీ, సిఎస్ఆర్ కాలనీ, వరద నగర్ ఆకాష్ నగర్,వీరన్న గుట్ట, అంజలి రెసిడెన్సి,స్వాతి రెసిడెన్సీ నుండి పుల్లారెడ్డి చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించుకుని బాణాసంచాలు కాల్చి మిఠాయిలు తినిపించుకొని విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీలో బిజెపి పార్టీ విజయం సాధించిందని ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన ఎన్నికలలో ఘన విజయం సాధించడం, ప్రధాని నరేంద్రమోడీ గారి నాయకత్వం పట్ల ప్రజలకున్న నమ్మకాన్ని తెలియజేస్తోందన్నారు. అలాగే తెలంగాణాలో కూడా సత్తా చాటిన బీజేపీ రాబోయే కాలంలో తెలంగాణాలో బలోపేతం అవుతుందని అన్నారు. గత ఐదు సంవత్సరాల పాలనలో మోదీ చేసిన అభివృద్ధికి ఇదే ఒక నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్ రావు,ఎల్లారెడ్డి, మోహన్ రెడ్డి,ప్రవీణ్ గౌడ్,కడారి యాదగిరి, శ్యాంసుందర్ రెడ్డి,ప్రమోద్ రెడ్డి,సోమనాథ్, .నరసింహుడు,రాధాకృష్ణ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మాధవ్ రెడ్డి,రఘు రామ్ రెడ్డి, రోహిత్ రెడ్డి, జయ తేజ,సంజీవ రెడ్డి,సతి రెడ్డి,రత్నాకర్ రెడ్డి మరయు బీజేపీ అభిమానులు నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దేవతల అనుగ్రహం ప్రజలపై ఉండాలి









- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- పామేన గ్రామంలో గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే
- ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ నేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

చేవెళ్ల ఫిబ్రవరి 08(ప్రజా జ్యోతి):

గ్రామ దేవతల అనుగ్రహం ప్రజలపై ఉండాలని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శనివారం చేవెళ్ల మండలం పామేన గ్రామంలో గ్రామ దేవతలు దుర్గమ్మ,మైసమ్మ సరోజనమ్మ విగ్రహ ప్రతిష్టాపన వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డితో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ.. గ్రామ దేవతల అశీస్సులు ఎల్లవేళల గ్రామంపై ఉండి పాడిపంటలు, పశుసంపద పెంపొంది ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. గ్రామ మహిళలు బోనాలతో తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆడపడుచుల మంగళ నీరాజనాలతో అంగరంగ వైభవంగా నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకల్లో ప్రజలంతా కుటుంబ సమేతంగా పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథులను గ్రామ మాజీ సర్పంచ్ దవల్ గారి గోపాల్ రెడ్డి, ఎర్ర గోపాల్ యాదవ్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షులు మధుసూదన్ గుప్తా, పిఎసిఎస్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, అత్తేలి రవీందర్ రెడ్డి, చేవెళ్ల మాజీ గ్రామ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి, రాజ్ కుమార్, మాజీ ఎంపీటీసీ రాములు, ధవల్ గారి కరుణాకర్ రెడ్డి, యాదయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల కోసం కేటాయించిన భూమిని పరిశీలించిన జర్నలిస్టు నాయకులు

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 08 (ప్రజాజ్యోతి):

శేరిలింగంపల్లి మండల పరిధిలోని జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం కేటాయించిన భూమిని శనివారం టీయూడబ్ల్యూజే శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టు నాయకులు పరిశీలించారు.జర్నలిస్టులకు కేటాయించిన ఇంటి స్థలంలో కొంతమంది అక్రమంగా ప్రవేశించి గది నిర్మాణం చేపడుతున్నారని తెలుసుకున్న జర్నలిస్టు నాయకులు శనివారం సదరు భూమిని పరిశీలించారు.శేరిలింగంపల్లి మండల పరిధిలో దశాబ్దాలుగా పనిచేస్తున్న జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ గారి కృషితో చందానగర్ లోని సర్వే నెంబరు 174 లో ఒక ఎకరా స్థలాన్ని గతంలోనే ప్రభుత్వం కేటాయించిన విషయం తెలిసిందే. నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ చేతుల మీదుగా సదరు స్థలంలో జర్నలిస్టులు ఏడాది క్రితం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కాగా శుక్రవారం ఓ వ్యక్తి సదరు స్థలంలోకి అక్రమంగా ప్రవేశించి గదినిర్మానం చేపడుతున్నాడని తెలుసుకున్న టియుడబ్ల్యూజే రాష్ట్ర, జిల్లా,ప్రెస్ క్లబ్ నాయకులు వెనువెంటనే స్పందించి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసి పనులను నిలుపుదల చేయించారు. ఈ మేరకు శనివారం ఉదయం స్థానికంగా పర్యటించి జర్నలిస్టుల ఇంటి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ గారి సంకల్పంతో సంవత్సరం క్రితమే జర్నలిస్టుల ఇంటి స్థలాల కోసం



చందానగర్ సర్వేనెంబర్ 174లో 1 ఎకరా స్థలాన్ని ప్రభుత్వం కేటాయించిందన్నారు. సదరు స్థలం చుట్టూ ఫెన్సింగ్, మట్టి ఫిల్లింగ్ పనులను సోమవారం నుండి అధికారికంగా చేపడుతామని తెలిపారు. ఈ విషయమై సంబంధిత అన్ని శాఖల అధికారులతో మాట్లాడినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ళ విఠల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్, సీనియర్ జర్నలిస్టు నాయకులు శ్రీనివాస్ గౌడ్, అశోక్ యాదవ్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి, కోశాధికారి లక్ష్మీనారాయణ, టెంజు గౌరవ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, టెంజు అధ్యక్షుడు పి. సాగర్ గౌడ్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు ఎండి.ఖదీర్,జర్నలిస్టులు సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ సిద్ధార్థ న్యూరో హాస్పిటల్ వైద్యులు ఠాగూర్ సినిమాను తలపించారు








**-మృతురాలు సుహాసిని**

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 08 (ప్రజాజ్యోతి):**

ఠాగూర్ సినిమా దర్శకుడు వి.వి వినాయక్ ప్రైవేటు ఆసుపత్రులలో జరుగుతున్న దోపిడీలను యాజమాన్య నిర్వాహకము డాక్టర్లు చేస్తున్న వ్యవహారము ఆనాడే తన చాకచక్యంతో ప్రజలకు కళ్లకు కట్టినట్లు సినిమాను చూపించాడు కానీ సినిమాల్లో కథ సన్నివేశాలు మామూ లే కదా.. అందరూ అనుకున్నారు కానీ దానిని తలదన్నే విధంగా మియాపూర్ సిద్ధార్థ న్యూరో హాస్పిటల్ యాజమాన్యం సాక్షాత్తుగా మూడు రోజులపాటు చనిపోయిన శవానికే వైద్యం చేయడం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేసింది.మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సిద్ధార్థ న్యూరో ఆస్పత్రిలో మరోసారి ఠాగూర్ సినిమాలోని సన్నివేశాలు మైమరిపించే విధంగా ఉంది మియాపూర్ సిద్ధార్థ న్యూరో హాస్పిటల్ యాజమాన్యం, డాక్టర్ల వైద్యం%ా% న్యూరో సమస్యతో బాధపడుతూ ఆస్పత్రికి వచ్చిన రోగి చనిపోయిన మూడు, రోజుల తర్వాత కూడా వైద్యము చేసి లక్షల్లో బిల్లు కాజేసి చివరికి శవాన్ని అప్పగించారంటూ బాధితులు మదీనగూడ సిద్దార్థ్ న్యూరో ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. కడప జిల్లా నందునూరు గ్రామానికి చెందిన జి. సుహాసిని (26) డిగ్రీ పూర్తిచేసుకుని ఇంటి దగ్గరే ఉండేది. అయితే గత నెల 10వ తేదీన ఆమె కళ్లు తిరిగి పడిపోయింది. వారి బంధువులు వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అక్కడ సరైన వైద్యం అందడం లేదని, పరిస్థితి క్రిటికల్ గా ఉందని చెప్పడంతో వారు అక్కడి డాక్టర్ ను సంప్రదించగా చెన్నైకి కానీ లేదా హైదరాబాద్ కు కానీ తరలించాలని సూచించారు. దాంతో మృతురాలిని నగరంలోని మియాపూర్ సిద్దార్థ్ న్యూరో ఆస్పత్రికి తరలించారు. అప్పటి నుండి సిద్దార్థ్ న్యూరో ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఇప్పటి వరకు ఆమెకు వైద్యానికి అయిన రూ.13 లక్షలను బాధితులు ఆస్పత్రికి చెల్లించారు. మరో రూ.5 లక్షలు కట్టాల్సి ఉంది. అయితే శుక్రవారం అర్ధరాత్రి ఆస్పత్రి యాజమాన్యం మృతురాలి బంధువులకు కాల్ చేసి యువతి సీరియస్ గా ఉందని డబ్బులు కట్టి వెంటనే ఇక్కడి నుండి తరలించాలని లేదంటే తామే మాస్క్ తీసేస్తామని హెచ్చరించారు. దీంతో భయపడిన బాధితులు యువతిని అంబులెన్స్ ద్వారా నిమ్స్ ఆస్పత్రికి తరలించేందుకు ప్రయత్నించారు. అయితే అంబులెన్స్ లో పేషెంట్ ను తీసుకువెళ్తుండగా అందులో వెళ్తున్న ఆస్పత్రి అటెండర్ మధ్యలోనే వదిలేసి వెళ్లాడని, అక్కడ మరో వ్యక్తి తమతో పాటు నిమ్స్ ఆస్పత్రికి వచ్చాడని తెలిపారు. ఆస్పత్రికి వెళ్లి డాక్టర్ కు చూపించగా పేషెంట్ చనిపోయిందని అక్కడి డాక్టర్లు తెలిపారు. దీంతో మృతురాలి బంధువులు మృతదేహాన్ని తిరిగి మదీనగూడ సిద్దార్థ్ న్యూరో ఆసుపత్రికి తీసుకువచ్చి తమకు న్యాయం చేయాలంటూ ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు. ఇదే విషయం పై సిద్దార్థ్ న్యూరో ఆస్పత్రి సీఈఓ డాక్టర్ వెంకటేష్ ను వివరణ కోరగా న్యాయపరమైన నోటీసు తీసుకుని వస్తే మాట్లాడుతా లేదంటే మాట్లాడను అంటూ మీడియా ప్రతినిధుల పై చిరు బోరు చేశారు. నా ఛాంబర్ లోకి ఎందుకు వచ్చారు. మీకేం పని ఎవరు రమ్మన్నారు అంటూ దురుసుగా వ్యవహరించారు.సిద్దార్థ్ న్యూరో ఆస్పత్రి సిబ్బంది సైతం తమ పై భౌతిక దాడికి యత్నించారని బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. మృతురాలిచనిపోయిన నా చెలేలుకు 3 రోజులు గా వైద్యం చేశారు. రాకేష్ నెల 11న మా చెల్లి కళ్లు తిరిగి పడిపోతే కడప నుండి ఇక్కడికి తీసుకువచ్చాం. అప్పటి నుండి ఇక్కడ వైద్యం చేపిస్తున్నాం. ఇప్పటికి రూ.13 లక్షలు చెల్లించాం.ప్రతీరోజు కోలుకుంటుందని చెప్పారు.తీరా ఇప్పుడు చనిపోయిందని శవాన్ని అప్పగించారు. మూడు రోజుల క్రితమే చనిపోయినా మాకు ఇప్పటి వరకు చెప్పలేదు. మాకు న్యాయం చేయాలంటూ కుటుంబ సభ్యులు కోరారు.ముఖ్యమంత్రి తెలుసు.. అవసరం అయితే రౌడీలను దింపుతా.. డాక్టర్ సిద్దార్థ్ రెడ్డి బాధితుల ఆందోళన పై సిద్దార్థ్ న్యూరో ఆస్పత్రి ఎండీ డాక్టర్ సిద్దార్థ్ రెడ్డి ను మీడియా ప్రతినిధులు సంప్రదించగా ఎవరేం చేసుకుంటారో చేసుకోండి. ఏం రాసుకుంటారు .. రాసుకోండి. నాకు సీఎం తెలుసు ఆయనకు ట్విట్టర్ ( ( ఎక్స్ )చేశా, నేను ఫోన్ కొడితే రాయలసీమ నుండి వందల మంది రౌడీలు దిగుతారు. నా సంగతి మీకు తెలియదు అంటూ మీడియా ప్రతినిధులను సైతం డాక్టర్ సిద్దార్థ్ రెడ్డి బెదిరించారు.

# ఢిల్లీలో వికసించిన కమలం

**-తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి జెండా రెప రెప ఆడటం ఖాయం**

**-ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ చారిత్రాత్మక విజయం**

**-డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రాలు మరింత వేగంగా అభివృద్ధి చెందుతాయి**

**-బీజేపీ మొయినాబాద్ మండల్ అధ్యక్షులు మాదాపురం శ్రీకాంత్**

**మొయినాబాద్ ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి )**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు రామా రాజ్యం కోరకు ప్రజలు అద్భుతమైన తీర్పుని ఇచ్చారని బిజెపి మొయినాబాద్ మండల్ అధ్యక్షులు మాధాపురం శ్రీకాంత్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ, అరవింద్ కెజ్రివాల్ హామీలను ప్రజలు నమ్మట్లేదని బీజేపీ చేస్తున్న మంచి పనులు జనాలకు,అర్థమవుతోందన్నారు. ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ పూర్తిస్థాయిలో విజయం శుభ సూచికం అని రాబోయే రోజుల్లో తెలంగాణా లో బిజెపి జెండా రెప రేప ఆడాబోదుందన్నారు. కాంగ్రెస్ మరియు ఆప్ ఎన్ని రకాలుగా ప్రచారాలు చేసిన ప్రజలు వారిని తిరస్కరించి డబుల్ ఇంజన్ సర్కార్ కావాలనుకున్నారని, గత పార్లమెంట్ ఎన్నికల్లోను ఢిల్లీ ప్రజలు బిజెపి కి పూర్తి మద్దతుని ఇచ్చారని గుర్తు చేశారు. డబుల్ ఇంజన్ సర్కార్ తో రామా రాజ్యం సాధ్యం అని



అలాగే రాష్ట్రాలు మరింత వేగంగా అభివృద్ధి చెందుతాయని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రా కార్యవర్గ సభ్యులు కాంజర్ల ప్రకాష్, చేవెళ్ల ఓబీసీ కన్వీనర్ ఎల్గాని వెంకటేష్ గౌడ్, బీజేవైఎం నాయకులు కిసాన్ మోర్చా తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన సంబరాలు

**-చారిత్రాత్మక విజయం**

**-ఇక గల్లి మాదే ఢిల్లీ మాదే**

**-హస్తినాపురం డివిజన్ అధ్యక్షులు ఎరుకలమల్లేష్ గౌడ్**



**ప్రజా జ్యోతి ఎల్బినగర్ ప్రతినిధి**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపొందడంతో జడ్పీ రోడ్డు ఆర్ఎస్ఎస్ జంక్షన్ నుండి బైక్ ర్యాలీగా హస్తినాపురం చౌరస్తా వరకు పాల్గొని విజయవంతం చేసి అనంతరం టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు అధ్యక్షులు ఎరుకల మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ ఢిల్లీలో ప్రజలు అవినీతి ప్రభుత్వాన్ని సాగనంపీ, సమర్థ పాలన కోసం బీజేపీ ని గెలిపించారన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలోను బిజెపి ప్రభుత్వం రానున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఢిల్లీలో బిజెపి ఘనవిజయం



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

ఢిల్లీ అసెంబ్లీ ఎలక్షన్ ఓట్ల లెక్కింపు సందర్భంగా ఢిల్లీ గడ్డమీద భారతీయ జనతా పార్టీ భారీ విజయం సాధించిన సందర్భంగ కార్పొరేటర్ కార్యాలయంలో కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ మరియు బీజేపీ పార్టీ నాయకులు శు భాకాంక్షలు తెలియజేసుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కూడా తెలంగాణలో బిజెపి జెండా ఎగరడం ఖాయమని అన్నారు అనంతరం కార్యకర్తలతో సంబరాలు పంచుకొని స్వీట్లు టపాసులు కాల్చి ఆనందాన్ని వ్యక్తం చేశారు కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు రాజేష్ సీనియర్ నాయకులు సంగ్రం కోటవిజయ్ గౌడ్ బిజెపి ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు

# మన ఆలోచన ఆధ్వర్యంలో రజకుల కుల సంఘుల ఆత్మీయ సమ్మేళనం

**-ఆలోచన వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నరసింహారావు**



**ప్రజా జ్యోతి ఎల్బినగర్ ప్రతినిధి**

నాగోల్ లోని, మన ఆలోచన ప్రధానకార్యాలయ0లో, మన ఆలోచన వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు అధ్వర్యంలో జరిగిన, రజక కులస్తుల ఆత్మీయ సమ్మేళనం లో సభా అధ్యక్షులు నిమ్మల సత్యం బోయపల్లి రాములు గారు డాక్టర్ అమంచి అంజయ్య వట్టిపల్లి వెంకటేష్ పుల్లయ్య యాదయ్య , వి. వెంకటేష్ , పి. బ్రహ్మయ్య , బి. కృష్ణయ్య నాగేశ్వర్ బొడ్డుపల్లి మధు షాలిని , వినయ్ కుమార్ ప్రకాష్ మరియు రజక కుల మేధావులు, విద్యావేత్తలు, బీసీ ఉద్యమ కారులకు తదితరులు పాల్గొన్నారు

## చత్రపతి శివాజీ విగ్రహం కోసం చేయూత ఇచ్చిన కొత్తపల్లి భీమేందర్ రెడ్డి

**-యెన్కెపల్లి శివాజీ యూత్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు**

**-రంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కొత్తపల్లి భీమేందర్ రెడ్డి**



మొయినాబాద్ ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి )



మొయినాబాద్ మండల పరిధిలోని యెన్కెపల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి భీమేందర్ రెడ్డి,తన సొంత ఖర్చులతో చత్రపతి శివాజీ కోసం, విగ్రహం కోసం కావలసిన, పునాది, నిర్మాణం కోసం, కావలసిన మెటీరియల్, దిమ్మను కట్టించడానికి, కూలి వాళ్ళని కూడా, భీమందర్ రెడ్డి, యెన్కెపల్లి శివాజీ యూత్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుమ్మరి రాము, న్యాలాటి మహిపాల్ , యాదగిరి యాదవ్, శ్రీధర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, గ్రామ బిజెపి అధ్యక్షులు ప్రభాకర్ యాదవ్, కుమ్మరి శ్రీనివాస్, కుమ్మరి శివకుమార్, వడ్డే గణేష్, వడ్డే శ్రీనివాస్, సంగం రాము, కాంగ్రెస్ సీనియర్ నాయకులు,న్యాయవాది యెలగని మల్లేష్, న్యాలాటి విజయ్, కుమ్మరి ముత్యాల్, వాసు ,వెంకటేష్, కుమ్మరి మధు, కావలి సుధాకర్,

## జాతీయ రహదారిపై లారీ బోల్తా..

నర్సాపూర్(ప్రజాజ్యోతి)



హైదరాబాద్-మెదక్ జాతీయ రహదారి 765 ఢీ పై అట్టల లారీ బోల్తా.శనివారం నర్సాపూర్ అటవీ ప్రాంతంలో విజయవాడ, హైదరాబాద్ నుండి మెదక్ వైపు వెళ్తున్న లారీ అటవీ ప్రాంతంలోని మూలమలుపు వద్ద అదుపుతప్పి బోల్తా పడింది.ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి హాని జరగలేదు.ప్రమాదం సంభవించిన సమయంలో వాహన చోదకులు ఎవరు రోడ్డుపై లేకపోవడంతో ఎలాంటి ప్రాణానిష్టం వాటిల్లేదు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు



జహీరాబాద్, ఫిబ్రవరి 08( ప్రజా జ్యోతి న్యూస్ )

నియోజకవర్గం మండల కేంద్ర మోగుడంపల్లి మండలం సజ్జరావ్ పెట్ తండాలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని పుష్పగుచ్చం అందజేసి నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వివాహం అనేది పవిత్ర బంధమని, దాంపత్య జీవితం ప్రేమ, నమ్మకంతో నిండిపోవాలని ఆకాంక్షించారు. పెళ్లి అనేది కుటుంబా లకు, సమాజానికి మేలుకొలుపు అని, ఈ ఆనంద క్షణాల్లో భాగమవడం తనకు ఎంతో సంతోషం కలిగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, సంజీవ్ పవార్, గోపాల్, దేవిదాస్ జాదవ్, రఘు, చందర్, శంకర్ నాయక్, మోహన్ చౌహాన్, విజయ్ రాథోడ్, రాథోడ్ ప్రేమ్ సింగ్, సుభాష్ చందర్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ఫార్మాసిటీని రద్దు చేయాలి





**- ఫార్మాసిటీ రద్దుకై కదం తొక్కి గళం విప్పిన రైతులు**

**- కలెక్టరేట్ వద్ద ప్ల కార్డుల ప్రదర్శనతో రైతుల బైఠాయింపు**

**- ఫార్మాసిటీని రద్దు చేస్తామన్న హామీని నిలబెట్టుకోవాలి**

**- ట్రాక్టర్ల పై ధర్నాకు బయలుదేరిన 300 మంది రైతులు**

**- భూములివ్వమని చెప్పినా మళ్లీ నోటీసులు ఇస్తున్నారు**

**- ఫార్మాసిటిని రద్దు చేసేవరకు ఆందోళన ఉదృతం చేస్తాం**

**- కలెక్టర్ కోర్టు ఆదేశాలను పాటించాలని రైతుల డిమాండ్**

యాచారం, ఫిబ్రవరి 08 (ప్రజాజ్యోతి):

ఫార్మాసిటీ భూ బాధిత రైతులు ఫార్మాసిటీని వెంటనే రద్దు చేయాలని మరో మారు ఆందోళనను ఉదృతం చేశారు. ఫార్మాసిటీని రద్దు చేయాలని కోరుతూ రైతులంతా కదం తొక్కి తమ గళాన్ని వినిపించారు. శనివారం మేడిపల్లి, నానక్ నగర్, తాడిపర్తి, కుర్మిద్ద రైతులు ఫార్మాసిటీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మేడిపల్లిలోని ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట స్తూపం నుంచి దాదాపు 300 మంది రైతులు ప్ల కార్డులు ప్రదర్శిస్తూ ట్రాక్టర్ల పై కలెక్టరేట్ కు ధర్నాకు బయలుదేరారు. అనంతరం కలెక్టరేట్ వద్ద బైఠాయించి ఆందోళనకు దిగి నిరసన వ్యక్తం చేశారు. కలెక్టర్ రాజ్యాంగాన్ని రక్షించాలి, కోర్టు ఆదేశాలను పాటించాలి, జై బాపు, జై భీమ్ జై అంటూ పెద్ద ఎత్తున రైతులంతా నినాదాలు చేశారు. కాలుష్య కాసారాలను ఉత్పన్నం చేసే ఫార్మా కంపెనీని ఈ ప్రాంతంలోని ప్రజలు, రైతులంతా మొదటి నుంచి వ్యతిరేకిస్తున్నారని అయినా వారి అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకోకుండా అనేక విధాలుగా రైతుల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఫార్మాసిటీని రద్దు చేస్తామని హామీ ఇచ్చిందని హామీని నిలబెట్టుకోవాలన్నారు. ఫార్మాసిటికి భూములు ఇవ్వని రైతుల భూములను టిఎస్ఐఐసి అని పెట్టారని అన్నారు. తక్షణమే నిషేదిత జాబితా నుండి తొలగించాలన్నారు. ఆన్లైన్లో రైతుల పేర్లు నమోదు చేసి రైతు భీమా, రైతుభరోసా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఫార్మాసిటికి భూములు ఇవ్వమని రైతులు పలుమార్లు అధికారులకు దృష్టికి తీసుకెళ్లిన మళ్ళీ భూములు ఇవ్వాలని నోటీసులు పంపించడం ఎంతవరకు సమంజసమని అన్నారు. ఏది ఏమైనా ఫార్మాసిటీని రద్దు చేసే వరకు అందోళనను మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నెల 12 న ఇబ్రహీంపట్నంలో ఎసిపి కార్యాలయంలో డిసిపిని కలుస్తామని అన్నారు. అనంతరం కలెక్టర్ కూడా కలుస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫార్మావ్యతిరేక పోరాట సంఘం నాయకులు, ఫార్మాసిటి గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో బిజెపి గెలుపు చారిత్రాత్మకం






**-అవినీతి పాలనను తిరస్కరించిన ఢిల్లీ ప్రజలు**

**-దేశంలో ఆదరణ కోల్పోతున్న కాంగ్రెస్ పార్టీ**

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి**

**-రాజకీయాలలో మార్పు తెస్తానని అవినీతిలో కూడుకుపోయిన కేజ్రీవల్**

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య**

**-షాద్ నగర్ చౌరస్తాలో ఢిల్లీ విజయోత్సవాలు నిర్వహించిన బిజెపి శ్రేణులు**

నందిగామ, ఫిబ్రవరి 08(ప్రజాజ్యోతి):

ఢిల్లీలో 27 సంవత్సరాల తర్వాత బిజెపి ఘన విజయం సాధించిన సందర్భంగా ఈరోజు షాద్ నగర్ ముఖ్య కూడలిలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య నేతృత్వంలో బిజెపి విజయోత్సవాలను నిర్వహించి అనంతరం స్వీట్లతో సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి వెంకటేష్ గుప్త వంశీ కృష్ణ చెట్ల వెంకటేష్ మల్చలం మురళి, మోహన్ సింగ్, మల్చలం రాము తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఢిల్లీ ప్రజలు అవినీతి పాలనను తిరస్కరించారని ఢిల్లీ ప్రజలు అభివృద్ధి సుపరిపానను కోరుకున్నారని అందుకే బిజెపి కి పట్టం కట్టారని అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో 26 సంవత్సరాల తరువాత బిజెపి ఘన విజయం సాధించిందని అన్నారు. అరవింద్ కేజ్రీవల్ ఢిల్లీ రాజకీయాలలో అవినీతికి వ్యతిరేకంగా పోరాటం చేసిన అన్నా అజారే గారి వెంట ఉంటూ వారి ముసుగులో రాజకీయాలలోకి వచ్చిన తర్వాత కేజ్రీవల్ నిజస్వరూపాన్ని ఢిల్లీ ప్రజలు తెలుసుకోవడానికి పది సంవత్సరాలు పట్టింది అదేవిదంగా తెలంగాణాలో ఉద్యమం ముసుగులో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ నిజస్వరూపాన్ని తెలంగాణా ప్రజలు తెలుసుకోవడానికి పది సంవత్సరాలు పట్టిందని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణాలో బీఆర్ఎస్ కు స్థానం లేదని అదేవిదంగా కాంగ్రెస్ యొక్క మోసాలను ప్రజలు గ్రహిస్తున్నారని అన్నారు. ఢిల్లీ ప్రజలు అవినీతి పాలనను తిరస్కరించారని, ఢిల్లీ ప్రజలు అభివృద్ధి సుపరిపాలనను కోరుకుంటున్నారని అన్నారు. దేశంలో రోజురోజుకు ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ ఆదరణ కోల్పోతుందని అన్నారు. రాజకీయాలలో మార్పు తెస్తానని అధికారం లోకి వచ్చి అవినీతిలో కొడుకుపోయిన కేజ్రీవల్ ను ఓటమి పాలు చేసారని,ఆప్ పార్టీ లో ఢిల్లీ ప్రజలు అందరిని ఓడించారని అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ బీఆర్ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని,భవిష్యత్ లో తెలంగాణా లో కూడా బిజెపి అధికారంలోకి రాబోతుందని అదేవిదంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అఖండ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేసారు. అనంతరం అందే బాబయ్య మాట్లాడుతూ ఢిల్లీ ప్రజలు సూపరిపాలనకు పట్టం కట్టారని,అవినీతిని తిరస్కరించారని అన్నారు. భవిష్యత్ లో కూడా తెలంగాణా లో బిజెపి అధికారంలోకి వస్తుందని స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమం లో జె నర్సింహా ఎంకనోళ్ల వెంకటేష్,మహేందర్ రెడ్డి, పసుపుల ప్రశాంత్ రంగన్న బాల్ రెడ్డి సాయి గౌడ్ శివా నందు గణేష్ నర్సింహా నరేష్ గజ్జల ప్రవీణ్ విజయ్ సురేష్,కిషన్ నాయక్,రమణ రవి నాయక్, శంకర్ నాయక్ ఆంజనేయులు తదితర నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చిలుకూరు గురుకుల విద్యార్థులతో కలసి భోజనం చేసిన చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ





మొయినాబాద్ ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి)

మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో చిల్కూర్ గ్రామ రెవెన్యూ మున్సిపాలిటీ గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల, కళాశాల ను తనిఖీ చేసిన చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ విద్యార్థులతో ముచ్చటించిన అనంతరం మాట్లాడుతూ ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థుల పైన స్మార్ట్ ఫోన్ ప్రభావం పడకుండా విద్యార్థి తల్లిదండ్రులు, సూచన చేశారు వాళ్లలు బాగా చదువుకునే విధంగా తల్లిదండ్రులు గురువులు ప్రోత్సహించాలని తెలంగాణ రాష్ట్రంలోనే గురుకులకు మంచి గుర్తింపు ఉంది. అని చిలుకూరు గురుకుల పాఠశాలంటే పోటీ పడుతున్నారని అన్నారు విద్య అనేది పోటీ పడుతున్న హైటెక్ సమాజంలో బాగా చదువుకొని ప్రయోచకులు కావాలని అన్నారు విద్యార్థులను కాస్మటిక్ చార్జీలు క్రమం తప్పకుండా వస్తున్నాయా అన్ని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు భోజనం ఎలా ఉంది అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన మిస్, కాస్మెటిక్ చార్జీలు రావడంతో మంచి భోజనం తింటున్నామని విద్యార్థులు అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ దేవేందర్ రెడ్డి వైస్ ప్రిన్సిపాల్ శౌరి రాజు, సత్యం, పండరి, రమేష్ పిటి గురువయ్య, వీఆర్వో మధుసూదన్, మండల విద్యాధికారి వెంకటయ్య,ఆర్ఐ సుజిత్ రెడ్డి, చిలుకూరు గురుకుల పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు బేగరి రాజు,ఉపాధ్యక్షులు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి శ్యామయ్య,, సంజీవ, జంగయ్య, మాణిక్యం, ప్రవీణ్ చారి, శ్రీకాంత్, యాదయ్య తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు,

# ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి ఘనవిజయం





-బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచుకున్న శేరిలింగంపల్లి బిజెపి నాయకులు

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 08 (ప్రజాజ్యోతి):

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బిజెపి రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఢిల్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన సందర్భంగా హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని మియాపూర్ లో బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ... 27 సంవత్సరాల కలను నెరవేర్చిన నరేంద్ర మోడీ కి, ఢిల్లీ ప్రజలకు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేయడం జరిగింది, ఇకముందు ఢిల్లీ శరవేగంగా అభివృద్ధి పథంలో నడవబోతుంది అనడంలో ఎటువంటి అనుమానం లేదు డబల్ ఇంజిన్ సర్కార్ ఒక సక్సెస్ఫుల్ కాంబినేషన్ అని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి కన్వీనర్ రాఘవేంద్రరావు, జిల్లా నాయకులు బుచ్చి రెడ్డి, మనోహర్,మాజీ కౌన్సిలర్ రమణయ్య, శ్రీధర్,మియాపూర్ హఫీజ్పేట్ డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్,జితేందర్, బాబు రెడ్డి,శ్రీనివాస్ యాదవ్, జగన్ గౌడ్,సలీం,టర్బో శీను,హుడా కాలనీ శ్రీనివాస్,రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# మారు మ్రోగిన శివ నామ స్మరణం

-ద్వాదశ జ్యోతిర్లింగ స్వరూపుడికి మహా పడిపూజ





కొల్చారం (ప్రజాజ్యోతి ) ఫిబ్రవరి 8 :

వైభవోపేతంగా ద్వాదశ జ్యోతిర్లింగ స్వరూపుడికి మహా పడిపూజ నిర్వహించారు. శనివారం నాడు మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలో స్వామి గంగసాని రాజిరెడ్డి స్వగృహం లో చేపట్టిన పడిపూజ శివనామస్మరణతో మార్మోగింది. శివదీక్ష లొ భాగంగా ఈ మహా పడిపూజ కార్యక్రమం కౌడిపల్లి రామాలయ సన్నిధానం గురు స్వామి రాములు ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ మహా పడిపూజ కార్యక్రమంలో శివదీక్ష స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొని శివనామ స్మరణ చేస్తూ జ్యోతిర్లింగ స్వరూపుని తలుచుకుంటూ చేసిన గేయాలు అలరించాయి. భక్తులు భజనలతో వైభవంగా మహా పడిపూజ నిర్వహించారు. 12 జ్యోతిర్లింగాలు వెలిగించి స్వామివారిని కొలిచారు. అనంతరం స్వామివారికి నైవేద్యం సమర్పించి అన్న ప్రసాద వితరణ పెద్ద ఎత్తున చేపట్టారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొని జ్యోతిర్లింగ స్వరూపిన్ని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## సీఐటీయూలో చేరిన ఆటో కార్మికులు

-ఆటో డ్రైవర్లపై పోలీస్ వేధింపులు ఆపాలి

-సీఐటీయూ, కార్యదర్శి రమేష్.




కంగ్టి, ఫిబ్రవరి 8(ప్రజాజ్యోతి)

మండలకేంద్రమైన కంగ్టిలోని ఆటోడ్రైవర్లు శనివారం సీఐటీయూ, యూనియన్లో చేర్యారు. ఈ సందర్బంగా నాయకులు నల్లవెల్లి రమేష్ మాట్లాడుతూ రవాణ రంగా కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలి ప్రభుత్వం ఆటో కార్మికులకు సంవత్సరానికి 12,000 ఇస్తామన్న హామీని అమలు చేయాలి జిల్లాలో ట్రఫిక్ పోలీస్ లు ఆటోల పై టాప్ నంబర్ లు లేవని చేస్తున్న దాడులు ఆపాలని అన్నారు. వారికీ ఆటోలు నిలపడానికి ఆటో అడ్డాలు, విశ్రాంతి కోసం భవనం ఏర్పాటు చేయాలని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా రావణరంగంపై ఆధార పడి లక్షల కుటుంబాలు ఉన్నాయని ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రీ బస్ ప్రయాణం పేరుతొ ఆటో కార్మికులు రోడ్డున పడ్డారని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభత్వం రవాణా రంగా కార్మికుల సంక్షేమ చట్టం చేయాలనీ వారికీ ప్రత్యామ్నయ మార్గం చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈకార్యక్రమంలో సీఐటీయూ డివిజన్ నాయకులు సతీష్, మండల నాయకులు శివరాజ్, ఆటో కార్మికులు సోపాన్, సిమన్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిర పాలన,దేశాభివృద్ధి బిజెపితోనే సాధ్యం...



నారాయణఖేడ్:

భారతదేశ అభివృద్ధి, సుస్థిర పాలన బిజెపితోనే సాధ్యమని పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోనం విట్టల్ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి భారీ మెజార్టీతో అత్యధిక స్థానాలు గెలుచుకోవడంతో శనివారం శంకరంపేట బిజెపి పార్టీ కార్యాలయం వద్ద బాణాసంచా కాల్చి,నాయకులు కార్యకర్తలు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని,రాబోయే రోజుల్లో ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా భారత్ నిలుస్తుందని పేర్కొన్నారు. యువత బిజెపి పార్టీకి పెద్ద ఎత్తున ఓట్లు వేసి వికసిత్ భారత్ నిర్మాణంలో పాలుపంచుకోవడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు బండల శ్రావణ్ కుమార్,మంగలి కృష్ణ, బీజేవైఎం అధ్యక్షులు బొగుడాల కృష్ణ.. టెన్కటి మాజీ సర్పంచ్ సుధాకర్,రాజు పటేల్ సురేష్ ఆంజనేయులు వెంకటేశం అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సుస్థిర పాలన.. దేశాభివృద్ధి బిజెపితోనే సాధ్యం... ..

**-ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గెలుపు పట్ల హర్షం..**

**-పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్... ..**



పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి



భారతదేశ అభివృద్ధి.. సుస్థిర పాలన భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమవుతుందని పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోనం విట్టల్ అన్నారు.. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి భారీ మెజార్టీతో అత్యధిక స్థానాలు గెలుచుకోవడంతో శనివారం బిజెపి పార్టీ కార్యాలయం వద్ద బాణాసంచా కాల్చి.. నాయకులు కార్యకర్తలు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు.. మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని.. రాబోయే రోజుల్లో ప్రపంచంలోనే అగ్రగామి దేశం గా నిలుస్తుందని పేర్కొన్నారు.. ఢిల్లీలో ప్రజలు బిజెపికి అధికారం ఇవ్వడంతో అక్కడి ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు.. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు బండల శ్రావణ్ కుమార్.. మంగలి కృష్ణ.. బి జె వై ఎమ్ అధ్యక్షులు బొగుడాల కృష్ణ.. టెన్కటి మాజీ సర్పంచ్ సుధాకర్.. రాజు పటేల్ సురేష్ ఆంజనేయులు వెంకటేశం అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.....

## పూర్వ విద్యార్థి శ్రవణ్ కుమార్ ను ఆదర్శంగా తీసుకోవాలి

**-ప్రధానోపాధ్యాయులు మధుమోహన్**



మెదక్ (ప్రజాజ్యోతి )

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూచన్ పల్లి లొ శనివారం నాడు పాఠశాల పూర్వ విద్యార్థి సాఫ్ట్వేర్ ఇంజనీర్ పంతులు శ్రవణ్ కుమార్ కుచన్ పల్లి పాఠశాల , 105 మంది 10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు పెన్నులను ప్రధానం చేశారు.పాఠశాల గ్రంథాలయ పుస్తకములు మరియు గ్రంథాలయ అభివృద్ధి కోసం 31వేలు రూపాయలు విరాళంగా ఇచ్చారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ పాఠశాల ప్రధానోపా ధ్యాయులు నాచారం మధుమోహన్ మాట్లాడుతూ పాఠశాల పూర్వ విద్యార్థి అయిన శ్రవణ్ కుమార్ ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులందరూ బాగా కష్టపడి పట్టుదలతో వారు అనుకున్న లక్ష్యాలను సాధించుకొని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు మరియు సీనియర్ ఉపాధ్యాయులు శ్రీ శివరాజ్ గారు మరియు ఉపాధ్యాయ బృందం శ్రవణ్ కుమార్ ని శాలువాతో సత్కరించారు.

# కేశంపేట బిజేపి పార్టీలో గుసగుసలు

**-విజయోత్సవ సంబరాలలో కానరాని చెలిమి**

**-రెండు వర్గాల మధ్య రేగుతున్న కలకలం**

కేశంపేట ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి)



దేశంలో బిజెపి పార్టీ విజయాలపై విజయాలు సాధిస్తూ అధికారాన్ని సొంతం చేసుకుంటుంది.మోడీ హవా కేంద్రంలోనే కాకుండా రాష్ట్రాలకు ఎగబాకుతున ఈకారణంగా బిజెపి పార్టీ గట్టిపట్టు బిగుస్తున్నదని దేశ ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.కానీ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండల బిజెపి పార్టీలో విభేదాలు మొదలయ్యాయి.రెండు వర్గాల మధ్య హెూరాహెూరి .ఒకరికి ని మించి ఒకరు సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు.నూతన మండల పార్టీ అధ్యక్ష నియామకంలో కూడా .బోగస్ నియామకమంటు ఒక వర్గం విమర్శలు గుప్పించింది. ,పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నందుకే పదవి దక్కిందని మరో వర్గం సమాధానం ఇచ్చింది.మండలానికి మొదటిసారిగా మహిళ అధ్యక్షురాలుని ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పుకుంటూ విలేకరుల సమావేశాలు ఏర్పాటు చేశారు.విమర్శలకు ప్రతి విమర్శల బాణాలు సంధించారు.రెండు వర్గాల మధ్య బంధం శత్రువుల కంటే హీనంగా మారింది.అది రాను రాను పోరుల మారనున్నట్లు మండలంలో ప్రత్యక్షంగా శనివారం దర్శనమిచ్చింది.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలో బిజెపి పార్టీ విజయ ధ%శీ%కా మోగించింది. ఈనేపథ్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా ముఖ్య కూడాలిలో మండల బిజెపి పార్టీ అధ్యక్షులురాలు రొల్లు రాధిక రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు జరుపుకొన్నారు. స్వీట్లు పంచి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.కానీ ఇక్కడే ఉంది అసలైన ట్విస్ట్.ఒక వర్గం విజయోత్సవ సంబరాలు జరుపుతుంటే మరో వర్గం మధ్యాహ్నం వరకు మండల కేంద్రంలో ఉండి విజయోత్సవ సంబరాల సమయంలో మాత్రం దరిదాపుల్లో లేకుండా వెళ్లిపోయారు.అతి త్వరలో గ్రామపంచాయతీ పోరులో ఈవర్గ విభేదాలు పార్టీని నట్టేట ముంచేలా ఉన్నాయని పలువురు చర్చించుకుంటున్నారు. ఏ వర్గం వెంట ముందుకు సాగాలో తెలియక కార్యకర్తలు,ప్రజలు తికమక పడుతున్నారు. ఇదే అలుసుగా తీసుకొని ఇతర పార్టీల నాయకులు కూడా గుసగుసలాడుకుంటున్నారు.గ్రామపంచాయతీ ఎన్నికలపోరు బరిలో నిలిచేది బిజెపి పార్టీనా?జంపింగ్ జపాంగులా అంటూ ప్రజలు సందిగ్ధంలో పడ్డారు.ఎన్నికల బరిలో నిలిచిన వారికి రెండు వర్గాల నాయకులు సహకరిస్తారా అన్నదే అందరి మదిలో మెదులుతున్న సందేహం.బిజెపి నాయకులు పదవుల కోసం ప్రాకులాడుతారా?పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి బిజెపి పార్టీని గెలిపించేందుకు సంఘటితమవుతారో వేచి చూడాల్సిందే.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను సవరించాలి

**- సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ**

**- కార్పొరేట్ల బడ్జెట్ కాదు బలహీన వర్గాల బడ్జెట్ కావాలి**

**- బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా**

**- మహా ధర్నాను జయప్రదం చేయాలని విస్తృత ప్రచారం**

యాచారం, ఫిబ్రవరి 08 (ప్రజాజ్యోతి):



కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా కార్పొరేట్లకు అనుకూలంగా శ్రామిక బడుగు బలహీన వర్గాలకు వ్యతిరేకంగా ఉందని కేంద్ర బడ్జెట్ ను వెంటనే సవరించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ అన్నారు. కేంద్ర బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 10న ఇందిరా పార్కులో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని మంతన్ గౌరెల్లిలో ఆ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలకు ఆశించినంత స్థాయిలో బడ్జెట్ కేటాయింపులు లేవన్నారు. ఉపాధి హామీ పథకానికి, కార్మిక అసంఘటిత రంగాలకు, వ్యవసాయ సబ్సిడీలకు, ఎరువుల్లో రాయితీలకు, గిరిజనులకు, దళితులకు, విద్యా, వైద్యానికి ఇతర అన్ని రంగాలకు ఆశించినంతగా బడ్జెట్ కేటాయింపులు లేకపోగా బడ్జెట్ తో ఎలాంటి ఉపయోగం లేదన్నారు. సంక్షేమ పథకాలు అన్నిటిని కుదించి వేసిందని ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చే సంక్షేమ పథకాలకు నిధులు కేటాయించడం లేదని విమర్శించారు. తెలంగాణపై కేంద్ర బడ్జెట్లో వివక్ష చూపిందన్నారు. ఈ నెల 10న జరిగే చలో ఇందిరా పార్కు మహా ధర్నాలో అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు కే. తావు నాయక్, వ్యకాసం మండల నాయకులు కందుల శ్రీరాములు, డివైఎఫ్ఐ నాయకులు బట్టు జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు స్మార్ట్ ఫోన్ లకు బానిసలు కావద్దు.....

**-పెద్ద శంకరంపేట ఎస్సై శంకర్..**

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి



మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మెదక్ జిల్లా మేలుకొలుపు పోలీస్ కళాబృందం పెద్ద శంకరంపేట లోని సంస్కార్ విద్యాలయంలో మేలుకొలుపు కార్యక్రమం నిర్వహించారు.. పేట ఎస్ఐ శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు వారి వ్యక్తిగత వికాసానికి అవసరమయ్యే ఆహారపు అలవాట్లు సోషల్ మీడియాలో విషయాలను సైబర్ నేరగాల నుండి అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు.. స్మార్ట్ ఫోన్ లను జాగ్రత్తగా వాడాలని సూచించారు.. పోలీసులు సమాజాన్ని రక్షించడమే కాదు సమ సమాజ మార్గదర్శకులు అని, విద్యార్థులకు మంచి స్నేహితులని వివరించారు.. ఈ కార్యక్రమంలో మేలుకొలుపు కళాబృందం కోఆర్డినేటర్ ఏఎస్ఐ సురేందర్.. ఎస్ బి రాములు.. పాఠశాల కరస్పాండెంట్ సీతారాం రావు దేశ్పాండే విద్యార్థులు పాల్గొన్నారు....

# వికసిత్ భారత్ కు జై కొట్టిన ఢిల్లీ ప్రజలు





**-అప్ పార్టీని చీపురుతో సహా ఉద్చేసిన ఢిల్లీ ఓటర్లు**

**-తెలంగాణ, కర్ణాటక కాంగ్రెస్ పాలనను చూసి చీకొట్టిన ఢిల్లీ మేధావులు**

**-బీజేపీ జిల్లా మాజి అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్.**

మెదక్ (ప్రజాజ్యోతి )

ఢిల్లీ అయినా గల్లీ అయినా బిజెపి తోనే మనసంతా మన నరేంద్ర మోడీతో నే మేమంతా అని చాటిన ప్రజలకు జిల్లా మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. మెదక్ జిల్లా కేంద్రంలో శనివారం ఢిల్లీ ఫలితాలలో బీజేపీ పార్టీ అత్యధిక స్థానాలలో ముందజలో వుండి ఢిల్లీ పీఠం కైవసం చేసుకొన్న సందర్భంగా బిజెపి శ్రేణులు స్థానిక ప్రజలకు మిఠాయిలు పంచుతూ, బాణాసంచా కాల్చి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ దాదాపు 27 ఏళ్ళ తర్వాత ప్రజలు ఢిల్లీ పీఠానికి పట్టం కట్టారని, డిల్లీ ప్రజలు చీపు రితో ఆమ్ ఆద్మీ పార్టీని ఊడ్చేశారని అన్నారు. ప్రజాస్వామ్య బద్ధమైన పాలన డిల్లీ ప్రజలు కోరుకున్నారని, అవినీతి, కుంభకోణాలు, జైలు పార్టీలు మాకు వద్దని ఢిల్లీ ఓటర్లు భావించారన్నారు. డిల్లీలో కాషాయ జెండా ఎగురుతుందని ముందు నుంచి ఊహించిందేనన్నారు , మేధావి వర్గం అంతా బీజేపీకి ఓటు వేశారని తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా అధికారంలోకి వస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో విజయం సాధిస్తుందని వెల్లడించారు. రాష్ట్రంలోని మేధావి వర్గం, ఉద్యోగ ఉపాధ్యాయులు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. శాసనసభలో మీ సమస్యల గురించి ప్రశ్నించేది బీజేపీ ఒక్కటే అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్,జిల్లా జనరల్ సెక్రెటరీ ఏమ్మెలన్ రెడ్డి , ఓబీసీ జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్ ,లోకేష్ ,నల్లలవిజయ్, ఆకుల రాము ,విఠల్లెష్ ఆంజనేయులు, సత్యం భక్కవారిశివ కిరణ్,బంటి భను ప్రసాద్, పెద్ద ఎత్తున బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# విద్యతోనే సమాజంలో ఉన్నత స్థానం







**-జిల్లాలోని సంక్షేమ పాఠశాలలన్నిటిలో వసతిగృహాల్లో మెనూ పగడ్బందీగా అమలు**

**-విద్యార్థులతో కలిసి అల్పాహారం తిన్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ (ప్రజాజ్యోతి )

ఫిబ్రవరి చదువు తోనే సమాజంలో ఉన్నత స్థానం సాధించవచ్చని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకుల వసతి గృహంలో శుక్రవారం రాత్రి బస చేసిన కలెక్టర్ ఉదయం అల్పాహారం నాణ్యతను పరిశీలించి విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. మెనూ పకడ్బందీగా అమలులో సంతృప్తి వ్యక్తపరిచారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటిస్తూ పాఠశాలలో బోధన విధానం, సమస్యలు ఏమైనా ఉన్నాయా, పాఠశాలలో ఇంకా కావాల్సిన వసతులు, జీవితంలో ఏలాంటి ఉద్యోగం చేయాలి, ఏం అవ్వాలి అనుకుంటున్నారు. తల్లిదండ్రుల ఆశయం మొదలగు వివరాలను కలెక్టర్, పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచి గుణాత్మక విద్య అందిస్తున్నామన్నారు. కంప్యూటర్ యొక్క ప్రయోజనాలు,మారుతున్న టెక్నాలజీ వలన పిల్లలకు మంచి, చెడు గురించి కలెక్టర్ వివరించారు. జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు ఇప్పటి నుంచే కృషి చేయాలని అన్నారు. పాఠశాల విద్యార్థులు తాము నిర్దేశించుకున్న గమ్యాలను ప్రతి రోజూ ఉదయం లేవగానే ఒకసారి డైరీలో రాసుకోవాలని అన్నారు. లక్ష్యం సాధన దిశగా మన ప్రయాణం చేరుకునేందుకు మనల్ని మనం సన్నద్ధం చేసుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు వారి ఆరోగ్యం, ఎదుగుదల పట్ల కూడా శ్రద్ధ వహించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, జంక్ ఫుడ్ తినే అలవాట్లు తగ్గించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, గిరిజన గురుకుల. వసతి గృహ ప్రిన్సిపల్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో సైతం చిట్టి నాడ్ టెక్నికల్ మొబైల్ వెహికల్ సర్వీస్

**-తెలంగాణ టెక్నికల్ ఆఫీసర్ పృథ్వీరాజ్ చౌహాన్**





కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 8

మండల కేంద్రంలోని చిట్టి నాడ్ డీలర్ నందిని ప్రోపరేటర్ రాగుల భూమయ్య షాప్ వద్ద శనివారం టెక్నికల్ మొబైల్ సర్వీస్ వెహికల్ లో భవన నిర్మాణ కార్మికులకు మేస్త్రీలకు టెక్నికల్ ఆఫీసర్ అవగాహన కల్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ టెక్నికల్ ఆఫీసర్ పృథ్వీరాజ్ చౌహాన్ మాట్లాడుతూ చిట్టి నాడ్ సిమెంట్ పై ఓ పి సి, పి పి సి గల తేడా ల్యాబ్ టెస్టింగ్ ద్వారా అవగాహన కల్పించారు భవనాలు నిర్మించేటప్పుడు కాంక్రీట్ సిమెంటుకు నీరు ఇసుక ఎంత పరిమాణంలో వాడాలో కూలంకుషంగా తెలియజేశారు నగరాలతో పాటు గ్రామంలో సైతం టెక్నికల్ మొబైల్ వెహికిల్ సర్వీస్ కస్టమర్ కు సర్వీస్ చేసే విధంగా కంపెనీ వారు మొబైల్ సర్వీసును అందుబాటులోకి తెచ్చారు అని అన్నారు ఈ కార్యక్రమంలో భవన కార్మికులు మేస్త్రి లో శీను మహేష్ మల్లేష్ గోవింద్ పల్లి రాజు శ్యామ్ బోయిని విఠల్ రాగుల సురేష్ పటేల్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## గల్లీ గల్లీలో ఢిల్లీ గెలుపు సంబరాలు



అందోలు, పిబ్రవరి08 (ప్రజాజ్యోతి):

ఇటీవల దేశ రాజధానిలో జరిగిన ఎన్నికల పోరు హెూరాహెూరీగా సాగగా ఈ శనివారం వెలువడిన ఫలితాల్లో ఢిల్లీ ప్రజలు మోడీ డబుల్ ఇంజన్ సర్కార్ కు జై కొట్టడంతో బిజెపి శ్రేణులు గ్రామ గ్రామాన పటాసులు కాలుస్తూ తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. అందోలు మండలం నాదులాపూర్ గ్రామంలో మాజీ మండల అద్యధ్యక్షుడు మహేందర్ ఆధ్వర్యంలో గ్రామంలో టపాసులు కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం మహేందర్ మాట్లాడుతూ యావత్తు భారతదేశం మోడీ ప్రభుత్వాన్ని విశ్వసిస్తుందని అందుకు ఈ ఫలితాలే నిదర్శనమని అన్నారు. 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీ గద్దెపై బీజేపీ జెండా ఎగరడం సంతోషంగా ఉందని, రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా బిజెపి జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు.

# కేంబ్రిడ్జ్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



అందోలు, పిబ్రవరి08 (ప్రజాజ్యోతి)

అందోలు మండలం జోగిపేట పట్టణంలోని కేంబ్రిడ్జ్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఆరాధ్య ఉపాధ్యాయుల పాత్ర పోషించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో వారి విద్యార్థులు ఉపాధ్యాయులుగా తమ అనుభవాలను అందరితో పంచుకున్నారు. ఉపాధ్యాయుల పాత్ర పోషించిన విద్యార్థులు తమ అనుభవాలను వ్యక్తపరుస్తూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో విలువైనదని, ఆదర్శప్రాయమైనదని అన్నారు. ఒక్కరోజు తాము ఉపాధ్యాయులుగా నిర్వహించాల్సిన బాధ్యతలను నిర్వహించడానికే మేము ఆపసోపాలు పడ్డామని, అలాంటిది వారు ఉపాధ్యాయులుగా ప్రతినిత్యం మాకు విద్యాబుద్ధులు చెప్పడానికి ఎంతో ఓపిగ్గా మా సందేహాలు పరిష్కరిస్తూ, మమ్ము వెన్నంటి ఉంటూ తమ సూచనలు సలహాలు అందిస్తూ, మేము మంచి ఫలితాలు సాధించుటలో వారి కృషి ఎనలేనిదని అన్నారు. విద్యార్థులు ఎంచుకున్న వారి వారి భూమికను చాలా బాగా నిర్వర్తించారని పాఠశాల యాజమాన్యం విద్యార్థులను అభినందించారు

## కాటేజీల పనులు వేగవంతం చేయాలని

**-కలెక్టర్ రాహుల్ రాజ్**



నర్సాపూర్(ప్రజాజ్యోతి)

కాటేజీల పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.శనివారం నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్క్ అటవీ శాఖ ఆధ్వర్యంలో పర్యాటకుల కోసం నిర్మిస్తున్న కాటేజీ నిర్మాణ పనులను ఆర్డీఓ మహిపాల్,తాసిల్దార్ శ్రీనివాస్ లతో కలిసి శనివారం కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లాలో పర్యాటక ప్రాంతంగా విరాజిల్లుతూ ప్రకృతి రమణీయతను ఆకలింపు చేసుకుని పర్యాటకుల మదిని ఆకర్షించే చూడ చక్కని ప్రదేశం అర్బన్ పార్క్ ప్రదేశమన్నారు.పర్యాటకుల తాకిడిని దృష్టిలో పెట్టుకొని కాటేజీలు నిర్మాణం చేపట్టి ఉపయోగంలోకి తీసుకువచ్చినట్లయితే ఆదాయ మార్గాలు మెండుగా ఉంటాయని తెలిపారు.మొత్తం 32 కాటేజీలు నిర్మాణం చేపట్టగా ప్రస్తుతం పది కాటేజీలు నిర్మాణం పూర్తి చేసుకుని సిద్ధంగా ఉన్నాయని 22 నూతనంగా వివిధ దశలలో నిర్మాణంలో ఉన్నాయన్నారు.నిర్దేశిత గడువు తేదీలోగా పూర్తిచేసి ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మధులత, సంబంధిత అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఢిల్లీ నుండి గల్లీ దాకా మోడీ డబుల్ ఇంజన్ సర్కార్

**-జోగిపేట గెలుపు సంబురాల సందర్భంగా బిజెపి శ్రేణులు**

అందోలు, పిబ్రవరి08 (ప్రజాజ్యోతి):

ఢిల్లీ నుంచి గల్లీ దాకా మోడీ డబుల్ ఇంజన్ సర్కార్ హవా కొనసాగుతుందని అందుకు ఈరోజు ఢిల్లీలో వెలువడిన ఫలితాలే నిదర్శనమని జోగిపేటలో గెలుపు సంబరాల సందర్భంగా బిజెపి శ్రేణులు పేర్కొన్నారు. శనివారం వెలువడిన ఫలితాల్లో హస్తిన పీఠం బిజెపి కైవసం చేసుకోవడంతో అందోల్ బిజెపి శ్రేణులు జోగిపేటలో క్లాక్ టవర్ వద్ద బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచిపెడుతూ తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు దశాబ్దాల తర్వాత ఢిల్లీలో బిజెపి జయకేతనం ఎగరవేసిందని ఆ స్పూర్తితో తెలంగాణలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా గ్రామ గ్రామాన బిజెపి జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేసారు. యావత్ భారతదేశం మోడీ డబల్ ఇంజన్ సర్కార్ కోరుకుంటుందని మోడీ ఆధ్వర్యంలో దేశం అభివృద్ధిలో ఎన్నో మైళ్ళు రాళ్లను దాటుతూ ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుతుందని, రానున్న రోజుల్లో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశం అభివృద్ధి చెందుతుందని అందులో ప్రతి ఒక్కరు భాగమవ్వాలన్నారు. ఢిల్లీ ఎన్నికల స్పూర్తితో తెలంగాణలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ మెజార్టీ స్థానాలను గెలుచుకుంటుందని ఆ దిశగా తమ ప్రయత్నం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, సురేందర్ పట్టణ అధ్యక్షులు శివశంకర్, మండల అధ్యక్షులు శివచందర్, మాజీ కౌన్సిలర్లు వెంకటేశం, గాజుల అనిల్, ప్రభాత్, ఆంజనేయులు యాదవ్, ఖలీల్, సంగయ్య, పాపయ్య, నగేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.




## కాషాయ విజయోత్సవం



నర్సాపూర్(ప్రజాజ్యోతి)

భారతీయ జనతా పార్టీ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో సాధించినటువంటి అఖండ విజయం పట్ల శనివారం నర్సాపూర్ భాజపా శ్రేణులు కాషాయ విజయోత్సవాన్ని జరుపుకున్నాయి.కార్యక్రమంలో నాయకులు గోద రాజేందర్,అసెంబ్లీ కన్వీనర్ హన్మంత్ రమణ రావు,ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు పాపగారి పెద్ద రమేష్ గౌడ్,ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్న రమేష్ గౌడ్.జిల్లా నాయకులు ఆంజనేయులు గౌడ్,రామ్ రెడ్డి,సంఘసాని రాజు, గుండం శంకర్,బాదే బాలరాజు,మేఘరాజ్ పట్టణ అధ్యక్షులు నీరుడి చంద్రయ్య, నాయకులు శ్రీకాంత్,దేవేందర్ యాదవ్,ఎర్రం ఓంకార్ గుప్తా,నరేందర్,చిప్ప రాజు,విష్ణు నరేందర్,యువ మోర్చా నాయకులు భరత్ రామ్,నర్సింగ్ రావు,రాజు తదితరులు పాల్గొన్నారు.

## భాజపా సంబురాలు

కొల్చారం (ప్రజాజ్యోతి)



మండల కేంద్రమైన కొల్చారంలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడం పట్ల కొల్చారం మండల శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబరాలు జరిపారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పంతులు హరీష్ అవినీతి లేని పాలన అందిస్తామని చెప్పి ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ లిక్కర్ స్కామ్ లో అవినీతి మరకలు అంటించుకుని వారి పార్టీ గుర్తు అయిన చీపురు లాగా ప్రజలు వాళ్లని చెత్త లాగా శుభ్ర పరచారని అలాగే తెలంగాణకు కేంద్రం ఏమిచ్చింది గుండు సున్నా అని చెప్పిన రేవంత్ రెడ్డి వాళ్లను కూడా ఢిల్లీ ఎన్నికల్లో ప్రజలు విశ్వసించి వాళ్ళ మాటకు కట్టుబడి గుండు సున్నిచ్చారని రాబోయే రోజుల్లో ఇక్కడ కూడా వాళ్ళ అబద్దపు హామీలను దొంగ ఆమెలను ప్రజలు అర్థం చేసుకొని తెలంగాణలో రాబోయే కాలంలో వాళ్లకు పెద్ద గుండు సున్నా ఇస్తారని అలాగే ఈ ఢిల్లీ ఎన్నికలలో గెలవడం ద్వారా భారతీయ జనతా పార్టీ కార్యకర్తల విశ్వాసాన్ని చురగొనుకొని రాబోయే రోజుల్లో ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా భారతీయ జనతా పార్టీ గెలుస్తుందని అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు మరియు మండల సీనియర్ నాయకులు బూత్ అధ్యక్షులు వివిధ మోర్చా అధ్యక్షులు పార్టీ సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన 10 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత:ఏఎస్ఐ అంజిలయ్య

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి08:

నారాయణపేట జిల్లా కేంద్రంలో అప్పిరెడ్డిపల్లికి చెందిన అనంతయ్య అనే వ్యక్తి చుట్టుపక్కల ఇళ్ల నుండి రేషన్ బియ్యం సేకరించి సుభాష్ రోడ్ లో రేకుల షెడ్డులో నిల్వ చేస్తుంటే టాస్క్ ఫోర్స్,నారాయణపేట పోలీసులు దాడులు నిర్వహించి 20 బ్యాగ్ లు 10 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించి డిటి కాలప్ప గారి పంచనామా అనంతరం అనంతయ్య పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ అంజిలయ్య తెలిపారు.నారాయణపేట జిల్లాలో అక్రమంగా పిడిఎస్ రైస్ నిల్వ ఉంచిన,రవాణా చేసిన,ఇతరుల అమ్మిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.



# స్వయం సహాయక సంఘాల బలోపేతానికి కృషిచేయాలి





**-కలెక్టర్ బాధావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 8 ప్రజా జ్యోతి**

గ్రామాలలో స్వయం సహాయక సంఘాల బలోపేతానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అన్నారు.శనివారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ భవనంలో నాగర్ కర్నూలు జిల్లాలోని మహిళా సంఘాల బలోపేతానికి పనిచేసే గ్రామస్థాయి కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు,నూతనంగా సి ఆర్ పి లకు ఒకరోజు శిక్షణ తరగతులను జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో గ్రామీణ మహిళలకు అవగాహన కల్పించి మహిళా స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసేందుకు కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు ప్రణాళిక బద్ధతతో పనిచేసి స్వయం సహాయక సంఘాలను మరింత బలోపేతం చేయాలన్నారు.ఉమ్మడి మహబూబ్నగర్,ఖమ్మం, వరంగల్ జిల్లాల నుంచి వచ్చి నాగర్ కర్నూల్ జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు నాయకత్వ,పారిశ్రామిక,ఆర్థిక స్వలం భన దిశగా అడుగులు వేసేలా కృషి చేయాల్సిన బాధ్యత,కర్తవ్యంగా భావించి పనిచేయాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో మహిళ సంఘాల ఏర్పాటు ప్రోత్సాహం బలోపేతం చేయడానికి జిల్లాలోని కేటాయించిన మండలాల్లోని ఆయా గ్రామాలకు వెళ్లి అవగాహన శిక్షణ కార్యక్రమాలను పకడ్బందీగా చేపట్టాలన్నారు.జిల్లాలోని స్వయం సహాయక సంఘాలకు రుణాలను అందించి వారి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని,తెలంగాణ ప్రభుత్వం మహిళలు అభ్యున్నతి సాధించడానికి అనేక రకాల వ్యాపారాలను నిర్వహించేందుకు ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు రుణాలను అందిస్తుందని,విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్లు,సహాయక సంఘాలకు క్యాంటీన్లు ఏర్పాటుచేసి మహిళల ఆర్థిక అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. ముఖ్యంగా ప్రతి మహిళా సంఘాలు క్రమం తప్పకుండా సమావేశాలు,పొదుపు అప్పుల మంజూరు అప్పుల వసూళ్ల శిక్షణ పొందిన బుక్ కీపర్ చేత సమర్థవంతంగా పుస్తక నిర్వహణ అంశాలపై అవగాహన కల్పించాలని రాష్ట్రంలోని ఖమ్మం, మహబూబ్నగర్,వరంగల్ జిల్లాల నుండి సరైన సిఆర్పిలు తమ అభిప్రాయాలను దేశంలోని వివిధ గ్రామాలలో నిర్వహించిన శిక్షణ సేవలను ఈ సందర్భంగా పంచుకున్నారు.దేశంలోని వివిధ రాష్ట్రాల్లో భాష నేర్చుకుని స్వయం సహాయక సంఘాలకు వారి భాషలోనే శిక్షణ అందించడం జరిగిందని కలెక్టర్ కు సిఆర్పిలు వివరించారు.ఈ శిక్షణ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ జిల్లా అధికారి చిన్న ఓబులేసు,డిఆర్డిఏ అదనపు పిడి.లక్ష్మీనారాయణ,గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పేద ప్రజల ప్రాణాలు కాపాడడమే లక్ష్యం





**-అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

**-అచ్చంపేట ఏరియా హాస్పిటల్ లో ప్రారంభమైన మేఘ సర్జికల్ రెండో క్యాంప్**

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 8( ప్రజా జ్యోతి ప్రతినిధి)**

అచ్చంపేట నియోజకవర్గంలోని లోతట్టు ప్రాంతంలో జీవిస్తున్న పీడిత, తాడిత లేదా మధ్య తరగతుల ప్రజల ఆరోగ్యంతో పాటు ప్రాణాలు కాపాడడమే తమ ఏకైక లక్ష్యం అని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పేర్కొన్నారు. శనివారం అచ్చంపేట ఏరియా హాస్పిటల్ లో రెండవ మెగా సర్జికల్ క్యాంపు సూపర్డెంట్ ప్రభు, డిప్యూటీ డిఎంహెచ్ఓ తారా సింగ్, జిల్లా ఉన్నత అధికారి రామకృష్ణ తో కలిసి సర్జికల్ క్యాంపు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత సంవత్సరం జూన్ 2024 లో కూడా మొదటి విడత సర్జికల్ క్యాంపులో 768 కి పైగా ఆపరేషన్లు సక్సెస్ ఫుల్ గా చేయడం జరిగిందని. 45 రోజుల క్యాంపు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం ఫిబ్రవరి 8న మళ్లీ రెండో విడత సర్జికల్ క్యాంప్ ప్రారంభించి, వచ్చిన రోగులకు ఎలాంటి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా రోగులకు ఉచిత శాస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా రోగి వెంబడి వచ్చిన ఇద్దరికీ అన్ని విధాల సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో పాటు భోజన వసతి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తద్వారా రెండో మేఘ సర్జికల్ క్యాంపు ఈ ప్రాంత అన్ని మండలాల ప్రజలు ఉపయోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శనివారం రెండో విడత సర్జికల్ క్యాంప్ ప్రారంభం అయిందని తద్వారా రోగులు తమ పేర్లను అచ్చంపేట ఏరియా ఆసుపత్రిలో రిజిస్ట్రేషన్ చేసుకుని శాస్త్ర చికిత్సలు నిర్భయంగా చేయించుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పేర్కొన్నారు. అదేవిధంగా ఈ క్యాంప్ ను జిల్లా వైద్యాధికారి స్వరాజ్యలక్ష్మి వచ్చి సర్జికల్ క్యాంపులో పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తారా సింగ్ హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ ప్రభు ఆర్ఎంఓ రామకృష్ణ డాక్టర్ ప్రదీప్ డాక్టర్ మహేష్ డాక్టర్ తేజస్విని ఇతర డాక్టర్లు పారామెడికల్ సిబ్బంది స్టాఫ్ నర్స్ అసిస్టెంట్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణలో రానున్నది బిజెపి ప్రభుత్వం

**-బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు సురేందర్ రెడ్డి**

**-ఢిల్లీలో బిజెపి గెలుపు పై హర్షం**

**అడ్డాకుల, ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి)**



తెలంగాణ రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని జిల్లా కార్యవర్గ సభ్యులు సురేందర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం “ ప్రజా జ్యోతి” తో ఆయన మాట్లాడుతూ ఢిల్లీలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఆమ్ ఆద్మీ పార్టీని ఓడించి సత్తా చాటిందని గుర్తు చేశారు. బిజెపి గెలుపుపై హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ, డిల్లి రాష్ట్రాలలో పది సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్, ఆమ్ ఆద్మీ పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పారని, ఎప్పటికైనా దేశంలో ప్రాంతీయ పార్టీల కంటే జాతీయ పార్టీలకు గుర్తింపు ఉంటుందని తెలిపారు. రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో దేశంలో డబుల్ ఇంజన్ సర్కార్ వస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న లోకల్ బాడీ సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి, ఎన్నికలలో బిజెపి సత్తా చాటుతుందని గుర్తు చేశారు. రానున్న లోకల్ బాడీ ఎన్నికలకు జనతా పార్టీ కార్యకర్తలు, నాయకులు సిద్ధం కావాలని, ప్రతి కార్యకర్త పార్టీ అభ్యర్థుల విజయానికి తోడ్పడాలని కోరారు.

## ప్రమాదవషాత్తు చెట్టు పై నుండి పడి గీత కార్మికుడి మృతి



**నాగర్ కర్నూల్,(టౌన్)ఫిబ్రవరి 8 ప్రజా జ్యోతి**

ప్రమాదవషాత్తు చెట్టు పై నుండి కిందపడి కల్లు కల్లుగీత కార్మికుడు మృతి చెందిన సంఘటన శనివారం నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోని నాగనూలు గ్రామంలో చోటుచేసుకుంది.కుటుంబ సభ్యులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. నాగనూలు గ్రామానికి చెందిన శ్రీనివాస్ గౌడ్ (58) రోజు మాదిరిగానే తమ కులవృత్తిలో భాగమైన కళ్ళు గీసేందుకు తన స్వంత వ్యవసాయ క్షేత్రం లోని ఈత చెట్టు ఎక్కి కళ్ళు గీస్తున్న క్రమంలో ఒక్కసారిగా చెట్టు పైనుండి కింది పడిపోవడం తో గమనించిన కుటుంబ సభ్యులు స్థానికుల సహాయంతో శ్రీనివాస్ గౌడ్ ను హుటాహుటిన మహబూబ్నగర్ జిల్లా ఆసుపత్రికి తరలించగా అప్పటికే శ్రీనివాస్ గౌడ్ మృతి చెందినట్లు డాక్టర్ లు ధృవీకరించి పోస్టుమార్టం నిమిత్తం నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.మృతు డు శ్రీనివాస్ గౌడ్ కు భార్య,కూతురు,కొడుకు ఉన్నారు.నాగనూలు గ్రామంలో అందరితో కలివిడిగా ఉండే శ్రీనివాస్ గౌడ్ తన వృత్తిలోనే మరణించడంతో గ్రామంలో విషాదఛాయలు అమలుకున్నాయి.

# క్రిష్ణ మండల కేంద్రంలో బీజేపీ విజయోత్సవ సంబరాలు



(ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 8

.... దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ సాధించిన ఘన విజయం సందర్బంగా మండల అధ్యక్షులు శ్రీ నల్లే నర్సప్ప ఆధ్వర్యంలో బాణా సంచా కాల్చి అందరికి స్వీట్లు పంపిణి చేసి ఘనంగా విజయోత్సవ సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్బంగా మాట్లాడిన జాతీయ కౌన్సిల్ సభ్యులు అమరకుమార్ దీక్షిత్ గారు, జిల్లా ఉపాధ్యక్షులు సోంశేఖర్ గౌడ్ గార్లు మాట్లాడుతూ విశ్వ గురువు ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు ఇచ్చిన పిలుపు మేరకు ఢిల్లీ ప్రజలు కాంగ్రెస్ ముక్తు భారత్ నినాదాన్ని తీసుకోని ,అవినీతి ఆప్ సర్కార్ ను గద్యధించి, వికసిత్ భారత్ లక్షంగా బీజేపీ ని భారీ మెజారిటీ తో 27 సంవత్సరాల తర్వాత గెలించిన ఢిల్లీ ప్రజలకు ధన్యవాదములు తెలియజేస్తు తెలంగాణ లో కూడా ఉచిత హామీలు, 6 గ్యారెంటీ ల పేరు మీద అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ%శీ% ప్రజలను మోసం చేసిందని భవిష్యత్ లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పి ఇక్కడ కూడా డబుల్ ఇంజన్ సర్కార్ కోసం బీజేపీ నాయకులు కార్యకర్తలు శక్రి వంచన లేకుండా పని చేయాలనీ అన్నారు. కార్యక్రమం లో జిల్లా నాయకులు మజ్జిగ సురేష్, మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# పదవికి తప్ప ప్రజాసేవకు విరమణ లేదు

– వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



వనపర్తి, ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి):

ప్రభుత్వ ఉద్యోగులకు వారి పదవికి విరమణ ఉంటుందని వారు చేసే ప్రజాసేవకు మాత్రం విరమణ ఉండదని శేష జీవితం మొత్తం ప్రజాసేవకు అంకితం చేయవచ్చునని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గోపాల్పేట మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా విధులు నిర్వహించిన రమాకాంత్ పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని ప్రధానోపాధ్యాయుడు రమాకాంత్ దంపతులను ఆయన శాలువాలతో సత్కరించి ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నేడు పదవి విరమణ పొందిన రమాకాంత్ శేష జీవితం మొత్తం ప్రజాసేవకు అంకితం చేయాలని ఆయన సేవలను తాము ఎల్లవేళలా సద్వినియోగం చేసుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం ఆయన పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ప్రముఖ వైద్యులు భూపేష్, మండల నాయకులు సత్య శీలా రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో " రస్సెల్స్ వైపర్" పాముల కలకలం





**-కలెక్టరేట్ లో రెండు, రవితేజ స్కూల్ వెనకాల మరొకటి పట్టివేత**

**-స్నేక్ క్యాచర్ సహాయంతో పట్టివేత**

**-అడివిలో వదిలి వేత**

**-వంశీని అభినందించిన కలెక్టర్ బాదావత్ సంతోష్**

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన ప్రాంగణంలో శనివారం ఉదయం "రస్సెల్స్ వైపర్' పాములు కలకలం రేపిన ఘటన చోటు చేసుకుంది. భవన ప్రాంగణంలో పచ్చదనం కోసం ఏర్పాటుచేసిన మొక్కల మధ్య రెండు పాములను గుర్తించి కలెక్టర్ కార్యాలయ సిబ్బంది స్నేక్ క్యాచర్ తెప్ప వంశికి సమాచారం ఇవ్వడం తో స్టిక్ తో అక్కడికి చేరుకొని పాములు పట్టుకున్నాడు. అప్పటివరకు అందరూ కొండచిలువలుగా భావించిన అవి రస్సెల్స్ వైపర్" అనే జాతికి చెందిన విషపూరితమైన పాముగా స్నేక్ క్యాచార్ వంశీ తెలిపాడు. అనంతరం పట్టుకున్న పామును ప్లాస్టిక్ డబ్బాలలో బంధించి సురక్షితంగా బుద్ధారం గండిఅడవిలో వదిలిపెట్టారు. ఈ సందర్భంగా స్నేక్ క్యాచర్ తెప్ప వంశి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో రస్సెల్స్ వైపర్" జాతికి చెందిన పాములు మనుగడ సాధిస్తున్నాయని ఇవి అనేక ప్రాంతాలలో నిత్యం కనిపిస్తున్నట్లు వంశి తెలిపాడు. నాగర్ కర్నూల్ కలెక్టర్ కార్యాలయంలో శనివారం పట్టుకున్న రెండు పాములు ఒక మగ ఆడదిగా ఆయన వివరించారు. మేటింగ్ సమయంలో ఈ పాములు కలిసి ఉంటాయని వివరించాడు. మరొక ఇదే జాతికి చెందిన పామును హౌసింగ్ బోర్డ్ కాలనీ వద్దగల రవితేజ పాఠశాల వెనుక భాగంలో శరత్ బాబు అనే వ్యక్తి ఇంట్లో పామును కూడా పట్టుకోవడం జరిగిందని వంశీ తెలిపాడు. నాగర్ కర్నూల్ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఇలాంటి పాములు కనిపిస్తే వాటికి హాని కలిగించకుండా తమకు(9703476691) నెంబర్ కు సమాచారం అందిస్తే వాటిని సురక్షితంగా పట్టుకొని అటవీ ప్రాంతాలలో వదిలిపెట్టడం జరుగుతుందని వంశి వివరించారు. వంశీని అభినందించిన కలెక్టర్ కలెక్టర్ కార్యాలయం ఆవరణలో రెండు విషపూరితమైన పాములను పట్టుకొని సురక్షితంగా అడవిలో వదిలిపెట్టిన తెప్ప వంశీని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తన ఛాంబర్ లో అభినందించారు. ఆయనతోపాటు అమ్రాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న సుమన్ కూడా స్నేక్ క్యాచర్ గా అనేక పాములు పట్టుకున్నట్లు వంశీ తెలిపారు. మహమ్మద్ మాసూమ్ తదితరులు ఉన్నారు.

# మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

## జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్





గద్వాల ఫిబ్రవరి 08(ప్రజా జ్యోతి ప్రతినిధి):

విద్యార్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.శనివారం ధరూర్ మండలంలోని మార్లబీడు గ్రామంలో ఉన్న కేటీ దొడ్డి ఎం జే పీ టి బీసిడబ్ల్యూ ఆర్ ఇఎ స్ బాలుర పాఠశాలలో విద్యార్థులతో కలిసి కలెక్టర్ రాత్రి బస చేసి,ఉదయం విద్యార్థులతో కలిసి దినచర్య కార్యక్రమాల్లో పాల్గొన్నారు.మెనూ ప్రకారం ఈరోజు విద్యార్థులతో కలిసి బూస్ట్ తాగారు.పాఠశాలలో ఉదయం విద్యార్థులతో పరస్పర సంభాషణ నిర్వహించి,తరగతి గదులు,రిజస్టర్స్,మెనూ,హాస్టల్ పరిసర ప్రాంతాలను పరిశీలించి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,జీవితంలో గొప్ప స్థాయికి చేరుకోవాలంటే క్రమశిక్షణ,ప్రయత్నం,తమపై విశ్వాసం ఉండాలని అన్నారు. లక్ష్యాలను సాధించేందుకు నిరంతర కృషి చేయడం అవసరం అని తెలిపారు.చదవడమే కాకుండా,దాని అసలైన అర్థాన్ని,ప్రాముఖ్యతను పూర్తిగా గ్రహించాలని,భవిష్యత్తులో ఆ జ్ఞానం ఎలా ఉపయోగపడుతుందో తెలుసుకోవాలని సూచించారు.పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు లాజికల్ ఆలోచనను అభివృద్ధి చేసుకుంటూ చదవాలని, రివిజన్ చేయడంతో పాటు మోడల్ పేపర్ల సహాయంతో ప్రాక్టీస్ కొనసాగించాలని అన్నారు.ఉదయం,రాత్రి స్టడీ అవర్స్‌ను పూర్తిగా ఉపయోగించుకుని చదువుపై పూర్తిగా దృష్టి కేంద్రీకరించాలని సూచించారు.విద్య మాత్రమే కాకుండా,శారీరక ఆరోగ్యాన్ని కూడా అభివృద్ధి చేయాలని,అందుకోసం విద్యార్థులంతా ప్రతిరోజూ వ్యాయామం చేయాలని సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను వినియోగించుకొని అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని సూచించారు.పాఠశాలలో హాస్టల్ వార్డెన్,ప్రిన్సిపాల్ లకు శోకాజ్ నోటీసులు జారీ చేసి,ఆహార నాణ్యత పర్యవేక్షణలో జరిగిన లోపాలకు సమాధానం ఇవ్వాలని ఆదేశించారు.విద్యార్థులకు తగిన ఆహారం అందించడంలో జాప్యం,నాణ్యత లోపం ఉన్నందుకు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం,మెనూకు అనుగుణంగా విద్యార్థులకు పోషకాహారం తప్పనిసరిగా అందించాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ హాజరు నమోదును రిజిస్టర్ ను పరిశీలించి, విద్యార్థులు తరచుగా పాఠశాలకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు శ్రద్ధ పెట్టాలని సూచించారు.పాఠశాల పరిసరాలను ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తల్లిదండ్రుల కృషిని వృథా చేయకుండా చదువుపై పూర్తి దృష్టి సారించాలని,ప్రతి విద్యార్థి తనకు తాను రోల్ మోడల్‌గా నిలిచేలా ప్రయత్నించాలని కలెక్టర్ మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్,ఉపాధ్యాయులు,విద్యార్థులు,సిబ్బంది, పాల్గొన్నారు.

## పెండింగ్ ధరణి దరఖాస్తులను వెంటనే పూర్తి చేయాలి:జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

గద్వాల ఫిబ్రవరి 08(ప్రజా జ్యోతి ప్రతినిధి):

పెండింగ్ లో ఉన్న ధరణీ దరఖాస్తులను పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) లక్ష్మి నారాయణ తహసీల్దార్లకు ఆదేశించారు.శనివారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు అన్ని మండలాల తహసీల్దార్ల తో పెండింగ్ ధరణి,మీ సేవ కేంద్రాలలో దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పెండింగ్ లో ఉన్న ధరణి,ప్రజావాణి,మీ సేవ కేంద్రంలోని దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని తహసీల్దార్లకు ఆదేశించారు.కుల,ఆదాయ సర్టిఫికేట్లు,ఓబీసీ సర్టిఫికేట్లపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు.కొత్త రేషన్ కార్డ్స్ పొందిన కుటుంబాల వివరాలను జాత చేయాల్సిందిగా అధికారులకు ఆదేశించారు.మీ సేవ కేంద్రాల ద్వారా బర్త్,డెత్ సర్టిఫికెట్లు నిర్దేశిత కాల పరిమితిలో అందేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.శాదీ ముబారక్,కళ్యాణి లక్ష్మి కు సంబంధించిన పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి పూర్తి చేయాలని ఆదేశించారు.పెండింగ్ లో ఉన్న సీఎం గ్రీవెన్స్ ఫిర్యాదులను,ఎక్స్ సర్వీస్ మాన్,ఫ్రీడం ఫైటర్ కు సంబంధించిన నో అబ్జక్షన్ సర్టిఫికెట్స్ త్వరగా పరిశీలించి పూర్తి చేయాలని అన్నారు.మాడ్యూల్ 33 కు సంబంధించి పూర్తి చేయడం,ప్రొహిబిటెడ్ ల్యాండ్ దరఖాస్తులను,పెండింగ్ మ్యూటేషాన్,సక్సెషన్ దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యాచరణను అన్ని మండలాల తహసీల్దార్లు తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు.ప్రభుత్వం అందించిన అన్ని సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్.డి.ఓ శ్రీనివాస





రావు,ఎ.ఓ నరేందర్,పౌర సరఫరా అధికారి స్వామి కుమార్,జిల్లా సర్వేయర్ రామ్ చందర్,అన్ని మండలాల తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శనేశ్వర స్వామికి తిల తైల అభిషేకాలు





నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 08 ప్రజా జ్యోతి

నాగర్ కర్నూల్ నియోజకవర్గం బిజినపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో ఏకాదశి శనివారం శ్రీ పార్థ సప్త జేష్ట మాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేక తిల తైల భిషేక పూజలు ఘనంగా నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గర్వమఠం విశ్వనాథ శాస్త్రి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాఘమాసంలో శనేశ్వర స్వామిని పూజించినా ఆరాధించినా విశేష అఫలితం ఉంటుందన్నారు. వివిధ జిల్లాల నుండి,వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకంగా అష్టోత్తర నామాలతో తిల తైల పూజలు నిర్వహించాలని అన్నారు. ఆలయ ఆవరణలోని బ్రహ్మసూత్రం గల పరమశివుడిని దర్శనం చేయడం పుణ్యఫలితమని అన్నారు.అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం,తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు,ఉమా మహేశ్వర్,సిబ్బంది గోపాల్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

# ఆల్బెండజోల్ మాత్రలతో నులి పురుగుల నిర్మూలన





-వైద్యాధికారి డాక్టర్ వాణి

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 08 ప్రజా జ్యోతి

ఆల్బెండజోల్ మాత్రలతో నులి పురుగుల నివారించవచ్చని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వాణి అన్నారు.శనివారం ఎం.ఆర్.సి కార్యాలయంలో పెద్ద ముద్దునూరు ప్రాథమిక ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్యాధికారి డాక్టర్.వాణి ఆధ్వర్యం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు జాతీయ నులి పురుగుల నిర్మూలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్.వాణి 1-19 సంవత్సరాల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలతో నులిపురుగుల ను పూర్తిగా నిర్మూలించవచ్చని అన్నారు.ఎలుక పాములు, కొంకి పురుగుల జీవిత చక్రం,పిల్లల శరీరంలోకి సంక్రమించే విధానం నివారణ పై అవగాహన కల్పించారు.నులిపురుగులను సంక్రమణ వల్ల ముఖ్యంగా పిల్లల్లో పోషకాహార లోపం,రక్తహీనత,తరచుగా వ్యాధుల బారిన పడటం,కడుపునొప్పి తదితర శారీరక సమస్యల తో పాటు,విద్యార్థులు చురుకుగా ఉండకపోవడం, తరచుగా పాఠశాలకు గైరాజరు కావడం వల్ల చదువులో వెనుకబడతారని,మొదటగా వ్యక్తిగత పరిశుభ్రత,చేతుల శుభ్రత,కాళ్లకు చెప్పులు వేసుకోవడం,వారానికి ఒకసారి గోర్లు కత్తిరించుకోవడం,ఈగలు వాలిన పదార్థాలను తినకపోవడం తదితర నివారణ చర్యల ద్వారా నులిపురుగుల సంక్రమణను అరికట్టవచ్చని అన్నారు.అల్బెండజోల్ మాత్రలను భోజనం చేసిన తర్వాత పిల్లలకు నమిలి మింగించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి,కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కురుమయ్య,విస్తీర్ణాధికారి ఫసి యుద్దీన్,పర్యవేక్షకురాలు జ్యోతి,వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం

(ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 6



నేడు కృష్ణ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవం అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా కృష్ణా మండల వైద్యాధికారి డాక్టర్ అఫ్రోజ్ పాష, సూపర్ వైజర్ వెంకటేష్ గౌడ్, కార్యక్రమం గురించి నులిపురుగుల దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించడం జరిగింది. సోమవారం రోజు పంపిణీ చేసే నులిపురుగుల మాత్రను విద్యార్థులు సరైన మోతాదులో అల్బెండజోల్ మాత్ర ను తీసుకోవాల్సిందిగా సూచించడం జరిగింది. ఉపాధ్యాయులు అడిగిన పలు సందేహాలకు పరిష్కారాన్ని గౌరవ డాక్టర్ తెలియజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో అన్ని రకాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, నాగభూషణం గారు, వీరన్నగారుతాయప్ప, విరుపాక్ష, రాఘవేంద్ర , శివరాజు, సూర్యకాంతం , శ్రీ రమేష్ ,నివాసులు, అనిల్, అమీర్ భాషా , సి ఆర్ పి అమిన్ రెడ్డి పాల్గొని సదస్సును విజయవంతం చేశారు.

## రహస్య పేకాట స్థావరంపై దామరగిద్ద పోలీసుల దాడులు: ఎస్సై రాజు

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి ఫిబ్రవరి08:



నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామ శివారులో శుక్రవారం రాత్రి కొంతమంది డబ్బులు పందెం పెట్టుకుని రహస్యంగా పేకాట ఆడుతుండగా నమ్మదగిన సమాచారం మేరకు దామరగిద్ద ఎస్ఐ రాజు పోలీస్ సిబ్బంది ఆకస్మికంగా దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న పదిమందిని పట్టుకొని వారి వద్ద నుండి 17,500/- రూ. 07 సెల్ ఫోన్లు, 10 ద్విచక్ర వాహనాలు, ఒక షిఫ్ట్ డిజైర్ కార్, పేక ముక్కలు స్వాధీనం చేసుకొని పదిమంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఎస్సై రాజు తెలిపారు.

పట్టుబడిన వారి వివరాలు:

1) గడ్డమీది కంకప్ప, మద్దూరు మండలం రేణువట్ల గ్రామం. 2) ఎండి హుస్సేన్, గుర్మీత్కల్ తాలూకా, ఫుట్పాక్ గ్రామం. 3) చికిలి బాలరాజు, మద్దూర్. 4) దేవరకొండ నరేందర్, మద్దూర్. 5) సూర్య నాయక్, మద్దూరు మండలం ఖాజీపూర్ గ్రామం. 6) సిరిగిన్నె వెంకటయ్య, మద్దూరు మండలం పల్లెర్ల గ్రామం. 7) మేకల లాలప్ప, మద్దూర్ మండలం బీంపూర్ గ్రామం. 8) నడిమింటి శ్రీను, మద్దూరు మండలం, పెదరపాడు గ్రామం. 9) మేకల లాలప్ప, మద్దూరు మండలం బీంపూర్ గ్రామం. 10) బంటు నారాయణ, దౌల్తాబాద్ మండలం తిరుమలపూర్ గ్రామం.

## గంగపుత్ర సంఘమా ఆధ్వర్యంలో భీష్మ ఏకాదశి



చిన్నకోడూర్, ఫిబ్రవరి 8(ప్రజా జ్యోతి):
మండల కేంద్రంలోని భీష్మ ఏకాదశి సందర్భంగా గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలోని సంఘం కుల పెద్దలు భీష్మ మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి కొబ్బరికాయ కొట్టి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం అధ్యక్షులు గుడిసె లక్ష్మణ్ మాట్లాడుతూ గంగపుత్ర జాతి కోసం భీష్మ మహర్షి ఎన్నో త్యాగాలు చేశారని తెలిపారు. ఆయన చేసిన త్యాగాల గుర్తు గా విధంగా మనం పూలమాలేసి ఆయనను కొనియాడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంపరి కనకయ్య , కనుగుల లక్ష్మణ్, రమేష్, నర్సింలు, గుడిసె బిక్షపతి, లక్ష్మన్ , దానయ్య , లింగం, మహిళ అధ్యక్షురాలు వినోద, పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణతో 30 ఏండ్ల కళ సహకారం



చిన్నకోడూర్ ,ఫిబ్రవరి 8 ( ప్రజాజ్యోతి):
నాడు ఇచ్చిన మాటకు కట్టుబడి 4కోట్ల తెలంగాణ ప్రజల 60 ఏండ్ల కళ సహకారం తెలంగాణ ఏర్పాటు చేసింది. తల్లి సోనియమ్మ అయితే నేడు 30 ఏండ్ల మాదిగల పోరాటం ఏ,బి,సి,డి ఎస్సి వర్గీకరణ కళను కాంగ్రెస్ ప్రభుత్వం సహకారం చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి. సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అధ్యక్షులు మీసం మహేందర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు ఎమ్మార్పిఎస్ నాయకుల తో కలిసి. సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు కొండా సురేఖ, దామోదర్ రాజానర్సింహా, పొన్నం ప్రభాకర్,పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి. చిత్రపటలకు పాలాభిషేకంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సామాజిక న్యాయం జరుగుతుందిఅని అందుకు కృతజ్ఞతగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులను,మాదిగ సోదరులను కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి రాజ్ విర్ ,మండల ఉప అధ్యక్షులు సందబోయిన పర్శరాం, సెక్రటరీ కోరిమి రాజు, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్,మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొమ్ము రాజు, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాలభూపతిరెడ్డి,నాయకులు పుచ్చాకాయల వెంకటరెడ్డి,ఇబ్రహీం, మాట్లా రాజు,గొట్టపర్తి చందు,నక్క రాజు,కోలన్ గణేష్, గుడిమల్ల మల్లేశం,పట్నం కనకయ్య,ఇరుమల్ల ఎల్లయ్య,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో బిజెపి చారిత్రాత్మక విజయం





-డబల్ ఇంజన్ సర్కార్ తోనే రాష్ట్రాల మరింత అభివృద్ధి చెందుతాయి

-జడ్చర్ల ,మిడ్జిల్ బిజెపి శ్రేణుల విజయోత్సవ సంబరాలు విజయ సంబరాలు

జడ్చర్ల / మిడ్జిల్ : ఫిబ్రవరి 8 ప్రజా జ్యోతి
ఢిల్లీ ప్రజలు చారిత్రాత్మక తీర్పునిచ్చారని డబ్బులు ఇంజన్ సర్కార్ తోనే రాష్ట్రాల అభివృద్ధి కార్యక్రమాన్ని ఢిల్లీలో బిజెపి పార్టీకి తిరుగులేని మెజార్టీ ఇచ్చి పట్టం కట్టారని ఈ విజయం రాబోయే రోజుల్లో తెలంగాణ లో బిజెపి అధికారం చేపట్టబోతున్న అని అనడానికి సాంకేతికమని బీజేపైఎం జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి కిసాన్ మూర్తి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉంది బాలకృష్ణ జిల్లా అధికార ప్రతినిధి బాలవర్ధన్ గౌడ్ అన్నారు. ఢిల్లీలో బిజెపి పార్టీ తిరుగులేని విజయం సాధించి అధికారం చేక్కించుకున్న సందర్భంగా జడ్చర్ల పట్టణంలోని నేతాజీ చౌరస్తా వద్ద మిడ్జీలు మండల కేంద్రంలోని జాతీయ ప్రధాన రహదారిపై బిజెపి శ్రేణులు తపాకుల కాల్చి పేట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ రాహుల్ గాంధీ అరబిక్ ఎడ్యువల్ హామీలను ప్రజలు నమ్మలేదని ఆ మధ్య పార్టీ కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో కాజా ఫలితాలను బట్టి అర్థమవుతుందని దేశ రాజధానిలో బిజెపి పార్టీ 27 ఏళ్ల తర్వాత పాగా వేయడం కేవలం మోడీ కరిష్మా నే అని మోడీ మీద బిజెపి పార్టీ మీద ఉన్న నమ్మకమేనని అన్నారు రాబోయే ప్రధాన ఎన్నికల తో పాటు రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారం చేపట్టబోతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీలో ఎన్ని దృశప్రచారాలు చేసిన ప్రజలు డబ్బులు ఇంజన్ సర్కార్ కే జై కొట్టారని భారీ మెజార్టీ అందించిన ఢిల్లీ ప్రజలకు బిజెపి శ్రేణులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మిడ్జిల్ మండలం బిజెపి అధ్యక్షుడు నరేష్ నాయక్ జడ్చర్ల పట్టణ అధ్యక్షుడు అమర్నాథ్ మాజీ అధ్యక్షుడు నరేందర్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు,శేఖర్ రెడ్డి ఎంబి బాలకృష్ణ,కొంగాలి శ్రీకాంత్,ముచ్చర్ల కృష్ణయ్య మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీ రెడ్డి బుక్క నవీన్ శ్రీనాథ్ మురళీకృష్ణ మోహన్ నాయక్ శ్రీనివాస్ గౌడ్ నరేష్ ధీరజ్ నాగరాజ్ శివ రెడ్డి మల్లేష్ యాదవ్ నరేష్ శేఖర్ కృష్ణ లక్ష్మీ అంజలి బిజెపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి గెలుపు పై సంబురాలు



నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 8 ప్రజా (జ్యోతి ప్రతినిధి)
దేశ రాజధాని ఢిల్లీ లో బీజేపీ ఘన విజయం సాధించిన సందర్భంగా శనివారం నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజీ పెట్ మండల కేంద్రంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యం లో బీజేపీ పార్టీ గెలుపు పై టపాకాయలు కాల్చి మిఠాయిలు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ మండల శాఖ నాయకులు మాట్లాడుతూ కేంద్రం లో నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ఢిల్లీ ప్రజలు గుర్తు చేసుకొని ఓటు ద్వార బలపరిచిన ఢిల్లీ ప్రజల యొక్క గెలుపని కొనియాడారు అదేవిధంగా అవినీతి మాయమైన ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీ ప్రజలు తిరస్కరించారని ఢిల్లీ ప్రజలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం పై ప్రజలు విశ్వాసంతో గెలిపించారని డబుల్ ఇంజన్ సర్కార్ పాలనాలో ఢిల్లీ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని బీజేపీ పార్టీ ని గెలిపించిన ప్రతి ఒక్క ఓటరు కు ధన్యవాదాలు తెలుపుతూ శు భాకాంక్షలు తెలియచేశారు అదేవిందగా రాబోయే 2028 లో తెలంగాణ లో బీజేపీ రాష్ట్రంలో అధికారము రావడం ఖాయమని బిజెపి మండల శాఖ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఢిల్లీలో బిజెపి జెండా ఎగిరిందని తద్వారా తెలంగాణ రాష్ట్రంలోని లోకల్ బాడీ ఎన్నికల్లో కూడా బిజెపి జెండా ఎగురుతుందని ఈ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి చెందాలన్న కేవలం డబల్ ఇంజన్ సర్కార్ తోనే అది సాధ్యమవుతుందని దేశంలోని పలు రాష్ట్రాల్లో నిరుపితమైందని బిజెపి శ్రేణులు వ్యాఖ్యానించారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో 420 హామీలతో తెలంగాణ రాష్ట్రంలో గద్దె నెక్కిందని ఆ హామీలు నెరవేర్చక కాంగ్రెస్ పార్టీ అంతర్ మదనంలో పడిపోయిందని వారి ఉన్నత నేతలే కాంగ్రెస్ పార్టీపై సీఎల్పీ సమావేశంలో విరుచుకోపడ్డారని, హామీలు అమలు చేయకపోతే ఎన్నికల్లో ఎందుకు వాగ్దానాలు చేశారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించడం జరిగిందని నాయకులు పేర్కొన్నారు. అదేవిధంగా ఢిల్లీలో బిజెపి జెండా ఎగిరింది అని తద్వారా గల్లీలో కూడా బిజెపి జెండా ఎగరడం ఖాయమని తిమ్మాజీపేట మండల బిజెపి శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఢిల్లీలో ఘనవిజయం అందించిన ప్రజలకు పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి జీరో ఫిగర్ తో హ్యాట్రిక్ సాధించిందని తిమాజీపేట మండల బిజెపి శ్రేణులు విమర్శించారు . కాగా నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో బిజెపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో బిజెపి శాఖ మండల అధ్యక్షులు యశ్వంత్ కుమార్,పార్టీ సీనియర్ నాయకులు బాల్ రెడ్డి,దాచేపల్లి వేణుగోపాల్, నాగేందర్ గౌడ్, జెట్టీ వెంకటేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో విజయం తొగుటలో సంబురాలు

తొగుట ఫిబ్రవరి08 (ప్రజాజ్యోతి):

ఢిల్లీలో జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అఖండ విజయం సాధించిన సందర్భంగా శనివారం తొగుట అంబేద్కర్ చౌరస్తా వద్ద బిజెపి ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి సీట్లు పంచుకోకున్నారు బీజేపీ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవినీతి ప్రభుత్వమైన ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వాన్ని మట్టి కార్పించిన ఢిల్లీ ప్రజలకి మరియు కార్యకర్తలకు పేరుపేరునా శుభాభివందనం తెలుపుతూ ఇంతటి విజయాన్ని కృషి చేసిన నరేంద్ర మోడీకి కార్యకర్తలకు ఢిల్లీలో 48 సీట్ల పైచిలుకు బిజెపి విజయం సాధించి తిరుగులేని శక్తిగా అటు ఢిల్లీలో ఎదిగింది. అరవింద్ కేజ్రీవాల్ తన అవినీతి సొమ్ముతో ఢిల్లీలో గెలవాలని ఆశించి ప్రజలు ఇచ్చిన తీర్పుకు భంగపాటు తప్పక మానలేదు అతడు కూడా ఘోర ఓటమిపాలై అవినీతి పాల్పడిన ప్రతి నాయకున్ని ఓడించే సత్తా ప్రజలకు మాత్రమే ఉందని మరొకసారి ఢిల్లీ ప్రజలు రుజువు చేశారు. ఇప్పటికైనా భారతీయ జనతా పార్టీ అనేది దేశంలోనే అవినీతి లేని ప్రభుత్వంగా ప్రజల మనల్ని పొందింది 27 సంవత్సరాలు పైచిలుకు అధికారం లేక ఢిల్లీలో ప్రజలు పక్షాన కొట్లాడినందుకు బ్రహ్మరథం పట్టారు. ఢిల్లీ ప్రజలు ఈ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని రాబోయే రోజుల్లో తెలంగాణ జరగబోయే స్థానిక ఎలక్షన్లలో కూడా బిజెపి సత్తా చాటుతుంది. కార్యకర్తలలో మరింత జోష్ పెరిగిందని సందర్భంగా తెలియజేస్తున్నాం . దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగిన కూడా ప్రజలు బీజేపీ వైపు ఉన్నరు అని రుజువు చేశారు .తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీని స్థానిక ఎన్నికల్లో పాతాళ లోకానికి తొక్కనికి సిద్ధంగా ఉన్నారు. ఆరు గ్యారెంటీ లు అని చెప్పి ఒకటి కూడా పూర్తిగా అమలు చేయని కాంగ్రెస్ పార్టీ ని 1సంవత్సర



కాలంలోనే తెలంగాణ లో వ్యతిరేకత వచ్చింది. ప్రజలను అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తెలంగాణ స్థానిక ఎన్నికల్లో ప్రజలు ఓడించనికి సిద్ధంగా ఉన్నారు .సిఎం రేవంత్ రెడ్డి గాడిద గుడ్డు అని పదే పదే అనే రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీకి ఢిల్లీ లో అదే గాడిద గుడ్డు సున్నా ను ప్రజలు ఇచ్చారు అని మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తొగుట మండల బీజేపీ అధ్యక్షుడు చిక్కుడు చంద్రం ముదిరాజ్ మాజీ ఎంపీటీసీ కంకణాల నర్సింలు బీజేపీ మండల ఉపాధ్యక్షులు నంట స్వామిరెడ్డి చంద్రశేఖర్ గౌడ్ మాజీ సర్పంచ్ బొడ్డు నర్సింలు శ్రీకాంత్ రెడ్డి కదారి నరేంద్ర ప్రవీణ్ రెడ్డి ఆంజనేయులు బిజేవైఎం మండల అధ్యక్షుడు నరేష్ బాల్ రెడ్డి శ్రీకాంత్ సందీప్ రాజు మురళీ గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు చొరవ తో పంటలకు సాగునీరు

మాజీ సిఎం కేసీఆర్, మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం

చిన్నకోడూర్ ,ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి):



రామునిపట్ల గ్రామంలోని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ , మాజీ మంత్రి,,ఎమ్మెల్యే హరీష్ రావు చొరవతో యాసంగి పంటకు నీరు అందిది అన్నారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ జేరిపోతుల శ్రీనివాస్ మాట్లాడుతూ నీరు విడుదల చేసిన సందర్భంగా గ్రామాల పంట పొలాలకు గోదావరి నీళ్లు మాజీ సీఎం ,మాజీ మంత్రి ,ఎమ్మెల్యేహరీష్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంతం శ్రీనివాస్, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు గుజ్జరాజు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొల్లం సతీష్ కుమార్, భానుచందర్ ,శ్రీనివాస్, గణేష్ సంపత్, మహారాష్ట్ర శ్రీనివాస్ కిషన్ ,సతీష్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కుల గణనలో మున్నూరు కాపులను తక్కువ చేసి చూపడం అన్యాయం

-మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య

సిద్దిపేట ప్రజాజ్యోతి :

కుల గణనలో తమను తక్కువ సంఖ్యలో చూపించి మున్నూరు కాపులను సిఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య ఆరోపించారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మున్నూరు కాపు సంఘం నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు.కుల గణన ద్వారా బీసీలు 42 శాతం ఉన్నారని అందులో మున్నూరు కాపులు 8 శాతం మాత్రమే అనడం పూర్తిగా అవాస్తవం అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో అప్పటి ప్రభుత్వం మున్నూరు కాపులు 18 శాతం ఉన్నారని ప్రకటించిందని గుర్తు చేశారు. ఆర్థిక, సామాజిక, రాజకీయపరంగా మున్నూరు కాపులు ఎదిగితే ఓర్వలేని కొంతమంది కావాలనే తమను తక్కువ సంఖ్యగా చూపుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా సర్వే మళ్ళీ నిర్వహించి ప్రభుత్వం కులాల లెక్కలను సరిగా ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలా తక్కువ సంఖ్యలో మున్నూరు కాపులను ప్రభుత్వం చూపడం ద్వారా తాము ఎంతో నష్టపోతున్నామని... వాస్తవ కుల గణన లెక్కలను ప్రజల ముందు ఉంచాలన్నారు. లేనిపక్షంలో మున్నూరు కాపులంతా ఏకమై పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో మున్నూరు కాపు సంఘం నాయకులు హరి శంకర్, షోప్పు పూర్ణ చంద్ర శేఖర్, సందుల సతీష్ కుమార్, శ్రీనివాస్, మురళి, బాలయ్య పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలగజేస్తాయి

-మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి

మోమిన్ పెట్ ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి)



క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలగజేస్తాయని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి పేర్కొన్నారు శనివారం మోమిన్ పెట్ మండల పరిధిలోని కేసారం హిజ్రా చిట్టెంపల్లి సయ్యద్ అలీపూర్ గ్రామంలో యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టికెట్ టోర్నమెంట్ క్రీడా కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకునే విద్యార్థిని విద్యార్థులు క్రీడలలో పాల్గొనడం వలన మానసిక ఉల్లాసం శారీరక దృఢత్వం కలుగుతుందని అన్నారు ఆటలు ఆడటం లో ఆరోగ్యం బాగుంటుందని ఆయన సూచించారు పిల్లల నైపుణ్యాలను ఆటల వలన బయటపడతాయని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రెసిడెంట్ సుభాష్ సురేందర్ సీనియర్ నాయకులు వేమారెడ్డి బాబు సైదాపూర్ వెంకట్ రెడ్డి గ్రామపంచాయతీ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఢిల్లీలో బిజెపి గెలుపు పట్ల హర్షం

జగదేవపూర్: ఫిబ్రవరి08(ప్రజాజ్యోతి)



ఢిల్లీలో బిజెపి భారీ మెజారిటీతో గెలుపొందడం పట్ల బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గర్నెపల్లి కృష్ణమూర్తి హర్షం వ్యక్తం చేశారు. శనివారం జగదేవపూర్ లో ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఢిల్లీ ప్రజలు బిజెపికి ఓట్లు వేసి గెలిపించారని స్పష్టం చేశారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ ప్రజలు బిజెపికి పట్టం కట్టడం హర్షనీయమన్నారు. దేశ రక్షణ కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. భారతదేశంలో రానున్న రోజుల్లో అన్ని రాష్ట్రాల్లో కమలం వికసిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. లిక్కర్ స్కామ్ లో ఇరుక్కున్న ఆఫ్ ను ఢిల్లీ ప్రజలు తిరస్కరించారని మండిపడ్డారు. భారత దేశంలో కాంగ్రెస్ పూర్తిగా కనుమరుగవడం ఖాయమని చెప్పారు. ఢిల్లీలో ఖాత తెరవని కాంగ్రెస్ పై దేశ ప్రజలు ఏవిధంగా ఉన్నారో ఢిల్లీ ఎన్నికలే ఎందుకు నిదర్శనం అని చెప్పారు. రానున్న రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లో కూడా బిజెపి పాగా వేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## మెపా జగదేవపూర్ మండల అధ్యక్షులు గా చెక్కల బాలరాజు ముదిరాజ్ నియామకం.

జగదేవపూర్, ఫిబ్రవరి 08(ప్రజాజ్యోతి)



కేంద్రంలో MEPA – మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ) సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి నాయిని కృష్ణ ముదిరాజ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మెపా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పిట్ల ఆంజనేయులు ముదిరాజ్ గారు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అనంతరం జగదేవపూర్ మండల మెపా అధ్యక్షులు గా చెక్కల బాలరాజు ముదిరాజ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన బాలరాజు ముదిరాజ్ మాట్లాడుతూ.. జాతి అభివృద్ధి ఐక్యత కోసం రిజర్వేషన్ సాధన కోసం కృషి చేస్తామని,మా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పిట్ల ఆంజనేయులు ,ప్రధాన కార్యదర్శి నాయిని కృష్ణ ముదిరాజ్ లకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఈ సమావేశ ముఖ్య అతిథి మెపా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పిట్ల ఆంజనేయులు ముదిరాజ్ ముదిరాజ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ముదిరాజ్ లు ఐక్యంగా ఉండి,రిజర్వేషన్ సాధన కోసం పోరాడాలని,బీసీ జనాభాలో ముదిరాజ్ ల జనాభా ఎంతో ప్రభుత్వం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర నాయకులు సింగారపు రామ కృష్ణ,నీరటి రాజు,తాళ్ళ రవీందర్, అమ్మగారి శ్యామ్, ముదిరాజ్ లతో పాటు ముదిరాజ్ కుల బందువులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్



**సిద్దిపేట ప్రజాజ్యోతి :**
ముందుగా గుర్తించడం ద్వారా ఎలాంటి రోగాన్ని అయినా నయం చేయవచ్చునని కిమ్స్ హాస్పిటల్ క్యాన్సర్ స్క్రీనింగ్ మొబైల్ క్యాంప్ డాక్టర్ విమలాకర్ రెడ్డి తెలిపారు. సిద్దిపేట మున్సిపల్ పరిధి 26వ వార్డు కౌన్సిలర్ కెమ్మసారం ప్రవీణ్ ఆధ్వర్యంలో శనివారం వార్డు లోని సెయింట్ ఫాల్స్ స్కూల్ లో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో ప్రజలకు ఉచిత జీర్ణ వ్యవస్థ క్యాన్సర్ స్క్రీనింగ్, అల్ట్రా సౌండ్, టుడీ ఎకో, ఎండోస్కోపి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు క్యాంపును ప్రారంభించి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ప్రవీణ్ తో కలిసి డాక్టర్ విమలాకర్ రెడ్డి మాట్లాడుతూ..కిమ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహా కుంజర యాత్ర పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. క్యాంప్లో పాల్గొన్న ప్రజలకు ఏవైనా సమస్యలు తలెత్తితే ఉచితంగా మందులు, చికిత్స అందిస్తున్నామని తెలిపారు. కౌన్సిలర్ ప్రవీణ్ మాట్లాడుతూ అత్యంత ఖరీదైన వైద్య పరీక్షలు తమ వార్డు ప్రజలకు నిర్వహించి ఉచితంగా వైద్యం అందించినందుకు వైద్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఢిల్లీలో బిజెపి గెలుపు సంబరాలు చేసుకున్న

**బషీరాబాద్ మండల బిజెపి నాయకులు**

**బషీరాబాద్ ఫిబ్రవరి 8 ప్రజా జ్యోతి**
బషీరాబాద్ మండల కేంద్రంలో శనివారం రోజు ఢిల్లీలో బిజెపి గెలుపు సంబరాలు చేసుకున్న బిజెపి సీనియర్ నాయకులు మండల అధ్యక్షులు సంబరాలు చేసుకోవడం జరిగింది 70 అసెంబ్లీ స్థానాల్లో 48 స్థానాలు గెలుచుకోవడం జరిగిందని ఢిల్లీలో బిజెపి గెలవడంతో బషీరాబాద్ మండల కేంద్రంలో మండల ప్రెసిడెంట్ గిర్జాపురం రాఘవేందర్ వికారాబాద్ జిల్లా కౌన్సిలర్ నెంబర్ రాజ్ కుమార్ కులకర్ణ జిల్లా బీజేపై ఉపాధ్యక్షులు మడవత్ దన్ సింగ్ నాయక్ బిజెపి యూత్ యువ నాయకులు తదితరులు పాల్గొని టపాకాయ కాల్చి సంబరాలు జరుపుకున్నారు.



# తీన్మార్ మల్లన్న పై కేసు నమోదు చేయాలి

**-రెడ్డి సంక్షేమ సంఘం డిమాండ్**

**సిద్దిపేట ప్రజాజ్యోతి**
:రెడ్డి సామాజిక వర్గం పట్ల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరమని వెంటనే తాను చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పాలని రెడ్డి సంక్షేమ సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. శనివారం నాడు రంగదాంపల్లి రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు వంగ తిరుమల్ రెడ్డి ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్న పై కేసు నమోదు చేయాలంటూ పట్టణ మూడో పోలీస్ స్టేషన్ లో రెడ్డి సంఘం ప్రతినిదులతో కలిసి ఫిర్యాదు చేశారు .ఈ సందర్భంగా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు మంగ తిరుమలరెడ్డి ,ప్రధాన కార్యదర్శి సద్ది నాగరాజు రెడ్డిలు మాట్లాడుతూ వ్యక్తిగతమైన ప్రతిష్ట కోసమో, తన పరపతి పెంచుకోవడం కోసం తీన్మార్ మల్లన్న రెడ్డి సామాజిక వర్గాన్ని టార్గెట్ చేస్తూ అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడం సరైనది కాదన్నారు. ఉన్నతమైన ఎమ్మెల్సీగా బాధ్యతలను నిర్వహిస్తున్న తీన్మార్ మల్లన్న అత్యంత బాధ్యతరాహితంగా రెడ్డి సామాజిక వర్గాన్ని ఉద్దేశించి హేళనగా మాట్లాడడం సరైనది కాదని వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని




క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం ప్రతినిధులు అంకిళ్ల వెంకటేశ్వర రెడ్డి ,తడిసిన సుమన్ రెడ్డి, అంకిల్ల వేణుగోపాల్ రెడ్డి, పద్మా రెడ్డి,రాజేందర్ రెడ్డి, పప్పుల కరుణాకర్ రెడ్డి, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ రచనలు మానవత్వ దారులు



**-ప్రజాస్వామ్య రచయిత్రుల వేదిక సదస్సు లో వక్తలు**

**సిద్దిపేట ఫిబ్రవరి 8 ప్రజాజ్యోతి:**
తెలుగు సాహిత్యం పై అంబేద్కర్ చెరగని ముద్ర వేశారని వక్తలు స్పష్టం చేశారు. సిద్దిపేట విపంచి కళానిలయం( బోయి విజయభారతి ప్రాంగణం) లో శనివారం ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక సదస్సు జరిగింది. తెలుగు సాహిత్యం అంబేద్కర్ ప్రభావం అంశంపై తిరుపతి యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కొలకలూరి మధుజ్యోతి , తెలంగాణ సాహిత్య అకాడమీ పూర్వాధ్యక్షులు డాక్టర్ నందిని సిద్ధారెడ్డి, తెలంగాణ ప్రెస్ అకాడమీ పూర్వ చైర్మన్ అల్లం నారాయణ, ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల ప్రరవే అధ్యక్షురాలు అనిశెట్టి రజిత, ప్రరవే తెలంగాణ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాత్యాయని విద్మహే, ప్రొఫెసర్ బన్న ఐలయ్య, డాక్టర్ డాక్టర్ కోయి కోటేశ్వరరావు, డాక్టర్ గంధం అరుణ విభిన్న అంశాలపై ప్రసంగించారు. అంబేద్కర్ భావజాలం తెలుగు కథ , నవల , కవిత, నాటకం , పద్య , విమర్శ సాహిత్యాల్లో ప్రస్ఫుటంగా ఉన్నదని సోదాహరణంగా వివరించారు. తెలుగు సాహిత్య చరిత్రలో అంబేద్కర్ భావజాలం స్పష్టంగా




చోటు చేసుకున్నదని తెలిపారు. అంబేద్కర్ సమానత్వ , మానవత్వ భావాలు తెలుగు రచనలో కనిపిస్తాయని తెలిపారు.అసమానతల నిర్మూలనలో అంబేద్కర్ ప్రభావం ఉన్నదని చెప్పారు. దళితులు సంపద సృష్టిస్తున్నారని కానీ యజమానులు కాలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసమానతలను అధిగమించే చైతన్యం అనివార్యమన్నారు. భవనాన్ని కూల్చడం కంటే పునాదితో పెకిలించడమే మార్పు అని చెప్పారు. అంతకుముందు ప్రరవే జాతీయ అధ్యక్షురాలు రజిత పతాకావిష్కరణ చేశారు 15 వసంతాల ప్రస్థానాన్ని వివరించారు. మంజీరా రచయితల సంఘం అధ్యక్షులు రంగాచారి ప్రధాన కార్యదర్శి సిద్దంకి యాదగిరి లు ప్రసంగించారు. కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి శంకర్ , రాష్ట్ర గొల్ల కురుమల సంఘం అధ్యక్షులు శ్రీహరి యాదవ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఏడ్చిన ఎర్రవల్లి చాయ్ తాత ఇకలేరు

**-ఎర్రవల్లి అంటేనే చాయ్ నర్సింలు తాత**
**-ఆయన చేతి ద్వారా తయారు చేసిన రుచికరమైన చాయ్ ఒక్కసారి తాగామంటే ఫిదా**

**మార్కూక్ ఫిబ్రవరి 8(ప్రజాజ్యోతి)**

మర్కుక్ మండల పరిధిలోని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎర్రవల్లి గ్రామాన్ని దత్తత తీసుకున్న సందర్భంలో జరిగిన అభివృద్ధి పనుల్లో భాగంగా అధికారుల పర్యటనలు పోలీస్ బందోబస్తుకు వచ్చిన వారందరూ గ్రామానికి చెందిన పంజాల నరసింహులు గౌడ్ తాత చాయ్ తాగి బాగుందని మెచ్చుకునేవారు ఎక్కడ తాగినా ఇలాంటి రుచికరమైన చాయ్‌బి ఉండదని కితాబిచ్చారు. పిల్లల నుండి పెద్దల వరకు అధికారుల నుండి ప్రజాప్రతినిధుల దాకా ఆ గ్రామానికి వస్తే చాలు చాయ్ తాత చాయ్ తాగాల్సిందే. అలాంటి చాయ్ తాత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం తుది శ్వాస విడిచారు. అయ్యో చాయ్ తాత అంటూ గ్రామస్తులు కంటతడి పెట్టారు. చాయ్ తాత మరణం విషయం తెలుసుకున్న అధికారులు ప్రజాప్రతినిధులు చాయ్ తాత నర్సింలు మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.



# బీజేపీ శ్రేణుల సంబరాలు

**సిద్దిపేట ప్రజాజ్యోతి :**

ఢిల్లీలో జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అఖండ విజయం సాధించిన సందర్భంగా సిద్దిపేట పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద శనివారం బిజెపి ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి సీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర నాయకులు తాటికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ ఢిల్లీ లో 44 సీట్ల పైచిలుకు బిజెపి విజయం సాధించి తిరుగులేని శక్తిగా అటు ఢిల్లీలో ఎదిగింది అని పేర్కొన్నారు ,అరవింద్ కేజ్రీవాల్ తన అవినీతి సొమ్ముతో ఢిల్లీలో గెలవాలని ఆశించి ప్రజలు ఇచ్చిన తీర్పుకు భంగపాటు తప్పక మానలేదు అతడు కూడా ఘోర ఓటమిపాలై అవినీతి పాల్పడిన ప్రతి నాయకున్ని ఓడించే సత్తా ప్రజలకు మాత్రమే ఉందని మరొకసారి ఢిల్లీ ప్రజలు రుజువు చేశారు ఇప్పటికైనా భారతీయ జనతా పార్టీ అనేది దేశంలోనే అవినీతి లేని ప్రభుత్వంగా ప్రజల మనల్ని పొందింది అని తెలియజేశారు , 27 సంవత్సరాలు పైచిలుకు అధికారం లేక ఢిల్లీలో ప్రజల పక్షాన కొట్లాడినందుకు బ్రహ్మరథం పట్టారు ఢిల్లీ ప్రజలు ఈ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని రాబోయే రోజుల్లో తెలంగాణ జరగబోయే స్థానిక ఎలక్షన్లలో కూడా బిజెపి సత్తా చాటుతుంది కార్యకర్తలలో మరింత జోష్ పెరిగిందని తాటికొండ శ్రీనివాస్ ఈ సందర్భంగా తెలియజేశారు దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగిన కూడా ప్రజలు బీజేపీ వైపు ఉన్నరు అని మరో సారి రుజువు చేశారు. ఢిల్లీ ప్రజలు బీజేపీ మీద పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి ఏ జెండగా ముందుకు



సాగుతుంది అని పేర్కొన్నారు, తెలంగాణలో లో కూడా కాంగ్రెస్ పార్టీని స్థానిక ఎన్నికల్లో పాతాళ లోకానికి తొక్కనికి సిద్ధంగా ఉన్నారు ఆరు గ్యారెంటీ లు అని చెప్పి ఒకటి కూడా పూర్తిగా అమలు చేయని కాంగ్రెస్ పార్టీ ని 1సంవత్సర కాలంలోనే తెలంగాణ లో వ్యతిరేకత వచ్చింది ప్రజలను అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తెలంగాణ స్థానిక ఎన్నికల్లో ప్రజలు ఓడించనికి సిద్ధంగా ఉన్నారు .అన్నారు ఈ కార్యక్రమంలో కసనగొట్టు సంతోష్, దాబా నరేష్, బోదాస్ కనకరాజు, లక్కర్స్ కృష్ణ రాగారం శ్రీనివాస్, కొండూరు మహేష్ బొడ్డు సునీల్ గురజాల రవీందర్, సుతారి కార్తీక్ పుర్మా గోపాల్, ప్రసాద్ , రాజు ,శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు

## డిల్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం పట్ల కులకచర్ల ప్రధాన చౌరస్తాలో నాయకుల సంబరాలు

**-కుల్కచర్ల మండలం ఫిబ్రవరి 8 ప్రజా జ్యోతి డిల్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం పట్ల బిజెపి నాయకులు టాపసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు**



ఈ సందర్భంగా టెలికం అడ్వైజర్ కమిటీ మెంబర్ గణపురం వెంకటయ్య గౌడ్, దిశా అడ్వైజర్ కమిటీ మెంబర్ డాక్టర్ జానకీ రామ్, బిజెపి మహిళ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు సౌమ్య వెంకట్ రామిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, మాజీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర లింగం,మండల ప్రధాన కార్యదర్శి సిహెచ్ హనుమంతు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో డిల్లీలో ఘనవిజయం సాధించిందని అత్యధిక మెజార్టీతో 48 స్థానాల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించిన%శీ%దుకు ఢిల్లీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు ఢిల్లీ ప్రజలు ప్రజాస్వామ్య బద్ధమైన పాలనను కోరుకున్నారు అవినీతి, కుంభకోణాలు, జైలు పార్టీలు వద్దని నిశ్చయించుకున్నారని అని అన్నారు ఢిల్లీ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని అని అన్నారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు బిజెపికి ఏమి వస్తది గాడిద గుడ్డు అన్నారు కానీ ఢిల్లీలో కాంగ్రెస్ కు వచ్చింది గాడిద గుడ్డే అని నాయకులు అన్నారు మిస్టర్ కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ పరీక్షంగా ఢిల్లీలో బిజెపి సహకరించింది అని ఈరోజు నీవు మీడియా సమావేశంలో మాట్లాడిన నీకు ఒకటే హెచ్చరిస్తే చెబుతున్నాం మీరు మొన్న జరిగిన ఎన్నికల్లో ఓడిపోయి కాంగ్రెస్ కు గెలవడానికి సహకరించినారా అని అన్నారు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బిజెపి అభ్యర్థులను గెలిపించవలసిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉంది అని పలువురు నాయకులు అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు జెమిని సూర్యకాంత్, మండల ప్రధాన కార్యదర్శి పాశం నర్సింహారెడ్డి, సమ్మర్జ జిల్లా ఉపాధ్యక్షులు బోయిని భీమయ్య,మాజీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు సందనీ బిచ్చయ్య, గుండుమల్ల రాజేశ్వర్,ఏదుల సంతోష్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు శ్రీశైలం, కాటన్ పల్లి మహిపాల్, పెరమళ్ళ వెంకటేష్, కొండ ఆంజనేయులు,పండు నాయక్, యువ నాయకులు చలివేంద్ర మహేష్, మహేష్ నాయక్, ప్రశాంత్, నరేష్, గాదె మల్లేష్, రాంనగర్ నరేష్, వెంకటయ్య, పుట్టపాడు మల్లేష్, రాంనగర్ ఆంజనేయులు, ధర్మ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి విజయం చారిత్రాత్మకమైనది

**- బిజెపి నాయకుడు గంటి సర్వేశ్ :**

**కొడంగల్ ఫిబ్రవరి 08 ప్రజా జ్యోతి న్యూస్ :**



దేశ రాజధానిలో ఎన్నికల ఫలితంలో బిజెపి పార్టీ ఘన విజయం సాధించడంతో కొడంగల్ బిజెపి నాయకుడు గంటి సర్వేష్ విలేకరులతో మాట్లాడుతూ దేశంలో %దీజ్రీ% ప్రభంజనం సృష్టించిందని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో %దీజ్రీ% గ్రాండ్ విక్టరీ సాధించిందని తెలుపుతూ మొత్తం 70 స్థానాల్లో 47 స్థానాలు గెలుచి %దీజ్రీ% చరిత్ర సృష్ఠించిందన్నారు . హస్తినలో %దీజ్రీ% గెలుపు చరిత్రాత్మకమని 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో బీజేపీ విజయం చరిత్రత్మకమైనది పదేళ్ల అవినీతి పాలనకు ఢిల్లీ ప్రజలు చరమగీతం పాడారన్నారు. %దీజ్రీ% పాలనపై ఈ దేశ ప్రజలకు మరింత నమ్మకం పెరిగిందని అభివృద్ధిని కోరుకుంటూ అవినీతి ఆప్ ను చీపురుతో ఊడ్చేశారన్నారు భారతీయ జనతాపార్టీపై ఢిల్లీ ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామన ఢిల్లీ ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారనేది వాస్తవమని ఓటుతో తెలియజెప్పారన్నారు. గత పదేళ్ల ఆప్ పాలనలో ఢిల్లీలో చాలా ప్రాంతాల్లో మంచి నీళ్లు , కరెంట్ సమస్యలు , పొల్యూషన్ సమస్యలు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సమస్యలు ఆప్ పాలనలో కొంటూ పడ్డాయని కేజ్రీవాల్ చేసిన అవినీతిని ప్రజలు గుర్తించి ఓటుతో బుద్ది చెప్పారన్నారు. పిల్లి ఎన్నికల్లో బిజెపి పార్టీకి పట్టం కట్టిన ఢిల్లీ ఓటర్ లందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఢిల్లీలో బీజేపీ పార్టీ గెలుపై సంబరాలు.



**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి08(ప్రజాజ్యోతి):**

ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం సాధించడం ప్రధాని నరేంద్రమోదీ పట్ల ఆ రాష్ట్ర ప్రజలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనమని నాగిరెడ్డిపేట్ బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయ ఆవరణలో పార్టీ నేతలుసంబరాలు జరుపుకొని మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్,మాజీ అధ్యక్షుడు హన్మాండ్లు,బీజేవైఎం మండల అధ్యక్షుడు రాజగౌడ్,పార్టీ నాయకులు నరేందర్ రెడ్డి,బుచ్చిరెడ్డి,రాజు,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ ను సన్మానించిన మాజీ జెడ్పిటిసి

**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి08(ప్రజాజ్యోతి):**



కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ ను బిఆర్ఎస్ పార్టీ మాజీ సీఎం కేసీఆర్ విప్ ఇచ్చినందున శనివారం నాగిరెడ్డిపేట మండల మాజీ జడ్పిటిసి ఉమన్నగారి మనోహర్ రెడ్డి మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో కలిసి ఆయనను శాలువాతో సన్మానించారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో మరియు పార్టీ బలోపేతం చెందేందుకు తనవంతు భాగంగా కృషి చేయాలని మాజీ జెడ్పిటిసి ఉమన్నగారి మనోహర్ రెడ్డి ఎమ్మెల్యే వివేక్ ను కోరారు.

# తపాల శాఖ ఆధ్వర్యంలో పోస్టల్ స్కీములపై అవగాహన



**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి08(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండలంలోని మాల్తుమ్మెద గ్రామంలో మండల తపాల శాఖ ఆధ్వర్యంలో చిన్న మొత్తాల పొదుపు పై ఇంటింటికి తిరుగుతూ పొదుపులు చేయించి పోస్టల్ స్కీములపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రికరింగ్ డిపాజిట్(ఆర్ డి) సేవింగ్ బ్యాంకు (ఎస్ బీ), సుకన్య సమృద్ధి యోజన (ఎస్ఎస్ఏ) ఖాతాల గురించి వివరించారు.అలాగే ఇన్సూరెన్స్ పథకాల గురించి వివరించారు. రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకాల పై వివరించారు. పోస్టల్ పథకాలలో చేరి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా పలువురును ఈ పథకాలలో చేర్పించారు. ఈ కార్యక్రమంలో బీపీఎంలు గోపాల్, రాజేందర్,నాగరాజు,జాఫర్,నరేందర్,వందన,పూజిత పాల్గొన్నారు.

# యాసంగి పంట వివరాల నమోదుకు డి సి ఎస్ యాప్ వినియోగం



**రాజంపేట, ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండల కేంద్రంలో యాసంగి పంట వివరాలను డిజిటల్ వ్యవస్థలో నమోదు చేయడం కోసం డి సి ఎస్ యాప్‌ను ఉపయోగిస్తున్నారు. ఈ యాప్ ద్వారా సర్వే నెంబర్, లొకేషన్ ఆధారంగా సంబంధిత వ్యవసాయ భూములకు వెళ్లి పంట వివరాలను ఆన్లైన్‌లో నమోదు చేయడం జరుగుతోంది. రైతులు తమ చేను వద్ద అందుబాటులో ఉండడం ద్వారా భూసంబంధిత డేటా కచ్చితంగా నమోదవుతుందని అధికారులు తెలిపారు. ఈ ప్రక్రియ భవిష్యత్‌లో రైతులకు సాగు అనుసంధానం, సబ్సిడీలు, ఇతర వ్యవసాయ పథకాల లబ్ధిని పొందేందుకు ఉపయోగపడనుంది. ఈ కార్యక్రమంలో ఏఈఓ శిల్ప, గ్రామ రైతులు పాల్గొని డిజిటల్ వ్యవసాయ విధానంపై అవగాహన పొందారు.

# క్రీడాకారిణికి నవనీతకు ఘన సన్మానం

**-మరిన్ని విజయాలు సాధించాలి**

**-నవనీతను అభినందించిన డాక్టర్ సంపత్ కుమార్**

**తాండూరు ఫిబ్రవరి 8ప్రజా జ్యోతి : -**



తాండూరు పట్టణం ఇందిరానగర్‌కు చెందిన నవనీత అనే మహిళల క్రీడాకారిణి జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించడం గర్వకారణమని బివిజి ఫౌండేషన్ వ్యవస్థకు అధ్యక్షుడు శ్రీ బాలాజీ నర్సింగ్ హోమ్ నిర్వాహకుడు డాక్టర్ సంపత్ కుమార్ పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో జరిగిన అథ్లెటిక్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించి ఇంటర్నేషనల్ పోటీలకు ఎంపికైన సందర్భంగా డాక్టర్ సంపత్ కుమార్ క్రీడాకారిని నవనీతను అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూర్ పట్టణానికి చెందిన క్రీడాకారిణి గత నెల 31 నుంచి ఫిబ్రవరి 2వ తేది వరకు కేరళ రాష్ట్రంలోని త్రిశూర్‌లో జరిగిన మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షీఫ్ -2025 జాతీయ స్థాయి పోటీలలో విజయం సాధించడం గర్వకారణమన్నారు. 35 నుంచి 40 ఏండ్ల వయస్సు కల్గిన క్రీడాకారుల విభాగంలో 1.25 మీటర్ల హై జంప్‌లో పాల్గొని మొదటి స్థానం సాధించడం అభినంద నీయమన్నారు. త్వరలో ఇండోనేషియాలో జరిగే ఇంటర్నేషనల్ అథ్లెటిక్ పోటిలో పాల్గొనడం కోసం నవనీతకు కావాల్సిన అన్ని సౌకర్యాలు బీవీజీ ఫౌండేషన్ ద్వారా కల్పించి తమవంతు సహకారం అందిస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బోయ రవి, యువ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి, వార్డు పెద్దలు, మహిళలు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అపర మేధావి కవయిత్రి మొల్లమాంబ

**అంతారంలో విగ్రహాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర నాయకులు**

**-దస్తగిరి పేట యువకులను అభినందించిన పెద్దలు**

**తాండూర్ ఫిబ్రవరి 8 ప్రజా జ్యోతి:-**





అపర మేధావి కవయిత్రి మొల్లమాంబ నేటి తరానికి ఆదర్శనీయులని కుమ్మరి సంఘం రాష్ట్ర నాయకులు నడికుడ జయంత్ రావ్ గుర్తు చేశారు. శనివారం రోజు తాండూర్ నియోజకవర్గ కుమ్మరి సంఘం అధ్యక్షుడు దస్తగిరి పేట్ గ్రామానికి చెందిన యువకుడు కుమ్మరి పాండు స్థానిక రాజకీయ నేతల సహకారంతో ఏర్పాటు చేసిన కవయిత్రి మొల్ల మాంబ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ చరిత్ర పూటల్లో నిలిచిపోయే సాహసం చేసిన రామాయణం రచయిత్రి మొల్లమాంబ ఒక స్త్రీ శక్తిగా నేటితరానికిఆదర్శనీయురాలన్నారు. నీటి విగ్రహ ఆవిష్కరణ ఒక మరుపురాని ఘటమని గుర్తు చేశారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని మొట్టమొదటి విగ్రహావిష్కరణ చేయడం ఎంతో సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డె శ్రీనివాస్, మాజీ సర్పంచ్ వడ్డె రాములు, మాజీ ఎంపీటీసీ శాంతయ్య, రేషన్ డీలర్ ప్రకాశం, బీసీ సంఘం నాయకుడు కందుకూరి రాజ్ కుమార్, సయ్యద్ సుకుర్, సంఘ పెద్దలు వెంకటయ్య, రాష్ట్ర నాయకులు లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, బిక్షపతి, రాజలింగం వీరయ్య,మారుతీ, మహేందర్, విశ్వనాథ్, అంతారం దస్తగిరి పేట గ్రామానికి చెందిన యువకులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల బలోపేతం కు సిఆర్ పి వ్యూహం

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 08(ప్రజా జ్యోతి):**




గ్రామాల్లో మహిళలకు అవగాహన కలిగించి మహిళా స్వయం సహాయక సంఘాలకు బలోపేతం చేసేందుకు సి.అర్.పి వ్యూహం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు శనివారము వికారాబాద్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ( ఐ డి ఓ సి) లో వీడియో కాన్ఫరెన్సు హాలు నందు ఏర్పాటు చేసిన సి.అర్.పి మహిళలతో మాట్లాడారు. మహిళా సంఘాల బలోపేతంకు సి ఆర్ పి వ్యూహం కార్యక్రమం జిల్లాలో ప్రారంబిస్తున్నట్లు తెలిపారు.మన రాష్ట్రంలో మన ప్రాంతంలో సి.అర్.పి.లు గ్రామాల్లో మహిళా సంఘాల బలోపేతం చేసేందుకు సి.అర్.పి.వ్యూహం మహా సమాఖ్య, స్తంభాద్రి మహా సమాఖ్య, ఓరుగల్లు మహా సమాఖ్య లకు చెందిన సి.అర్.పి.లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఒక గ్రూప్ లో ముగ్గురు చొప్పున 15 బృందాలు, 45 మంది మహిళలు జిల్లాలో ధారూర్, దోమ, వికారాబాద్, మర్పల్లి, మోమిన్పేట్ మండలా లలో మహిళా సంఘాలకు సి.అర్.పి.లు మహిళా సంఘాల ఏర్పాటు, ప్రోత్సాహం, బలోపేతం చేయుటకు 8 రోజులు కేటాయించిన గ్రామాలకు వెళ్లి మహిళలకు అవగాహన,శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సి.అర్.పి.లు, లద్దక్, జార?ండ్, చతీష్ ఘడ్, త్రిపుర, గోవా,ఇతర రాష్ట్రాల్లో మహిళలకు సంఘాల ఏర్పాటు పై శిక్షణ నిచ్చారని, వికారాబాద్ జిల్లా లో కుడా మహిళలకు అవగాహనా కలిపించాలని అన్నారు. గ్రామాలలో మహిళలకు అప్పులు, పొదుపుల పై, అవగాహనా కల్పించాలని అన్నారు. ఈ సమావేశములో జిల్లా గ్రామీణ అభివృది అధికారి శ్రీనివాస్, అడిషనల్ డి ఆర్ డి ఎ సరోజ, తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎన్నికల శిక్షణా కార్యక్రమాలు ప్రారంభం






రాజంపేట (కామారెడ్డి) ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి)

మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రిసైడింగ్ అధికారులు (PO), అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు (APO), ఓపిఓలకు తొలి దఫా శిక్షణ అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా పోలింగ్ ప్రక్రియను క్రమబద్ధంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందని స్పష్టం చేశారు. ఈ నెల 27న జరిగే ఎన్నికల నిమిత్తం అన్ని ఏర్పాట్లు పూర్తవుతున్నాయని తెలిపారు. ఎన్నికల విధి విధానాలు కలెక్టర్ సూచనలు 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల లోపల అనుమతి లేని వ్యక్తులకు ప్రవేశం లేదు 200 మీటర్ల పరిధిలో ప్రచార కార్యక్రమాలు నిషేధం మాక్ పోలింగ్ నిర్వహించి, బ్యాలెట్ బాక్స్‌లకు సీలింగ్ వేయాలి ప్రతీ 2 గంటలకు ఓటింగ్ వివరాలు వెల్లడించాలి పోలింగ్ ముగిసిన అనంతరం సీల్ చేసిన బ్యాలెట్ బాక్స్‌లను రిసెప్షన్ కౌంటర్‌లో అందజేయాలి ఈ శిక్షణ కార్యక్రమంలో మాస్టర్ ట్రెయినర్లు రామకృష్ణ, లక్ష్మణ్ బ్యాలెట్ బాక్స్ వినియోగంపై ప్రాక్టికల్ శిక్షణ అందించారు. రెండో విడత శిక్షణ త్వరలో నిర్వహించనున్నట్లు సీపీఓ రాజారాం తెలిపారు. హాజరు కాకుంటే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మన్నె ప్రభాకర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి దయానంద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పోలింగ్ విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి






**-పీఓలు, ఏపీఓల శిక్షణ తరగతుల్లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:

నిజామాబాద్, ఫిబ్రవరి 08 : నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలకు సంబంధించి ఈ నెల 27న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. నిజామాబాద్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలకు జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్ లో శనివారం మొదటి విడత శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓలు, ఏపీఓలను ఉద్దేశించి కలెక్టర్ కీలక సూచనలు చేశారు. శిక్షణ తరగతులను చక్కగా ఆకళింపు చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. ఇదివరకు నిర్వహించిన ఎన్నికల విధులే కదా అని శిక్షణ తరగతులను తేలికగా తీసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని తెలుసుకోవాలని సూచించారు. ప్రధానంగా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, శాసన మండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందన్నారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో ఓటింగ్ నిర్వహణకు ఒకింత ఎక్కువ వ్యవధి పట్టే అవకాశాలు ఉన్నందున ఓపిగ్గా, సంయమనంతో వ్యవరిస్తూ సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. 27వ తేదీన ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని, గడువు లోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్ లో ఉన్న వారికి వరుస క్రమంలో టోకెన్ నెంబర్లు అందించి వారిచే ఓటింగ్ జరిపించాలన్నారు. పోలింగ్ కు ఒక రోజు ముందుగానే ఈ నెల 26వ తేదీన ఉదయం 8.00 గంటలకు ప్రిసైడింగ్ అధికారులు తమ బృందంతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. పంపిణీ కేంద్రాల వద్ద అందించే పోలింగ్ సామాగ్రి, బ్యాలెట్ బాక్సులను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, చెక్ లిస్ట్ లో పొందుపర్చబడిన దానికి అనుగుణంగా మెటీరియల్ అంతా కేటాయించబడినదా లేదా అన్నది జాగ్రత్తగా సరిచూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సామాగ్రిని పరిశీలించుకున్న మీదట తమ బృందంతో కలిసి అధికార యంత్రాంగం సమకూర్చిన వాహనంలోనే నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎంతో బాధ్యతాయుతంగా, జాగ్రత్తగా పోలింగ్ ప్రక్రియను జరిపించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ చిన్న తప్పిదానికి కూడా తావు లేకుండా పూర్తి పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ జరిగేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. నిర్లక్ష్యానికి తావిస్తూ, తప్పిదాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల లోనికి సెల్ ఫోన్లు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ముందస్తుగానే పోలింగ్ విధుల గురించి పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ రోజు బ్యాలెట్ బాక్సులు తీసుకొని, పోలింగ్ ప్రక్రియ ముగిసిన మీదట వాటిని కరీంనగర్ లోని రిసెప్షన్ సెంటర్ లో అప్పగించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదేనని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పీ.ఓలు తమ పర్యవేక్షణలో తమ వెంటే ఉంచాలని జాగ్రత్తలు సూచించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళి ప్రకారంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా విధులు నిర్వహించాలన్నారు. ఓటర్లు, అభ్యర్థుల ఏజెంట్లు వివిధ అంశాలపై సందేహాలను లేవనెత్తే అవకాశాలు ఉన్నందున వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత పి.ఓలదే అని అన్నారు. పోలింగ్ పూర్తయిన అనంతరం పక్కాగా రికార్డు బుక్కులలో వివరాలను పొందుపరుస్తూ నివేదిక తయారు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పోలింగ్ డే సందర్భంగా పి.ఓ లు, ఏ.పీ.ఓలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి మాస్టర్ ట్రైనర్లు హన్మాండ్లు, వర్మ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. శిక్షణ తరగతుల్లో నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, నిజామాబాద్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆయా మండలాల తహసీల్దార్లు, పీ.ఓలు, ఏ.పీ.ఓలు, ఓ.పీ.ఓలు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఘనంగా భీష్మ ఏకాదశి



రామారెడ్డి ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి)

భీష్మ ఏకాదశి ని పురస్కరించుకొని రామారెడ్డి మండల కేంద్రంలోని గంగపుత్ర సంఘ భవనములో సంఘ సభ్యులు పెద్ద మొత్తంలో తమ మూలపురుషుడైన భీష్మని, భీష్మఏకాదశిని జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించడం జరిగింది. సంఘం అధ్యక్షులు నామాల లింబాద్రి, డైరెక్టర్ పిప్పరి గణేష్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు పిప్పరి లింబాద్రి, మాజీ అధ్యక్షులు నామాల నారాయణ, పిట్టల గంగయ్య, మాజీ ఎంపీటీసీ నామాల యాదగిరి, గుడి కమిటీ అధ్యక్షులు నామాల రవి గంగపుత్ర సంఘం మండల అధ్యక్షులు పొట్టి గారి విజయ్ కుమార్ , యువజన సంఘం అధ్యక్షులు పిప్పరి మహేష్ కుల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముగిసిన ఎం.ఈ.ఎస్ ప్రొబెషనరీ అధికారుల బృందం పర్యటన



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:

నిజామాబాద్, ఫిబ్రవరి 08 : తమ శిక్షణలో భాగంగా క్షేత్ర స్థాయిలో వివిధ అంశాల అధ్యయనం కోసం నిజామాబాద్ కు హాజరైన మిలిటరీ ఇంజినీరింగ్ సర్వీసెస్ ప్రొబెషనరీ అధికారుల బృందం పర్యటన శనివారం ముగిసింది. 30 మందితో కూడిన అధికారులను ఆరు బృందాలుగా విభజిస్తూ, ఒక్కో బృందానికి ఒక గ్రామం చొప్పున క్షేత్రస్థాయి అధ్యయనం జరిపించారు. మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్, సుంకెట్, దొన్కల్, నందిపేట మండలంలోని సిద్దాపూర్, వన్నెల్(కె), వెల్మల్ గ్రామాలతో పాటు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ప్రొబేషనరీ అధికారులతో కూడిన బృందాలు ఎనిమిది రోజుల పాటు వివిధ వర్గాల వారిని కలిసి వారి పనితీరును, ఆయా కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. క్షేత్రస్థాయి అధ్యయనాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ట్రైనీ అధికారులు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శనివారం సాయంత్రం అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ లను కలిశారు. క్షేత్రస్థాయిలో తాము గమనించిన అంశాలను వారి దృష్టికి తెచ్చారు. ముఖ్యంగా డ్వాక్రా మహిళా సంఘాలు నిర్వహిస్తున్న కార్యకలాపాలు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అమలవుతున్న తీరు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఉపాధి హామీ కూలీలు, వ్యవసాయ కూలీలు తదితరుల పనితీరును క్షేత్రస్థాయి సందర్శనలో పరిశీలించిన అంశాలను తెలియజేశారు. క్షేత్రస్థాయి అధ్యయనానికి హాజరైన తమకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా తోడ్పాటును అందించిందని కృతజ్ఞతలు తెలుపుతూ వీడ్కోలు తీసుకున్నారు. ట్రైనీ అధికారులకు డీఆర్డీఓ సాయాగౌడ్, విజయేందర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు వీడ్కోలు పలికారు.